
## అభ్యర్థుల ఎన్నికల వ్యయ ఖర్చులు ఖచ్చితంగా నమోదు చేయాలి

జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్



8లో...


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 22, అక్టోబర్ 2023 16 పేజీలు


# అనుకున్నంత అయ్యింది

బిఆర్ఎస్‌కు రాజీనామా | నేడు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్న నేతలు



ప్రభాతవార్త సూర్యాపేట : కొద్ది రోజులుగా కోదాడ నియోజకవర్గంలో బిఆర్ఎస్ అసమ్మతివాదుల కార్యక్రమాలు చర్చనీయాంశం అయ్యాయి. ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌కు టిక్కెట్ ఖరారు చేసినప్పటి నుంచి అసమ్మతి వర్గీయులు అభ్యర్థిని మార్చాలని చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. అసమ్మతి నేతలయిన కోదాడు మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, ఎర్నేని వెంకటరత్నం బాబు, ముత్తవరపు పాండురంగారావు, మహబూబ్ జానీ తదితరులు ప్రగతి భవన్‌కు వెళ్లి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు విన్నవించారు. అయినప్పటికీ ఈనెల 15న మల్లయ్య యాదవ్‌కు బిఫాం ఇవ్వడంతో అసమ్మతి వర్గీయులు కార్యక్రమాలను వేగవంతం చేశారు. కొద్దిరోజులుగా నియోజకవర్గంలో బిఆర్ఎస్‌లో జరుగుతున్న పరిణామాలు, పార్టీ శ్రేణుల్లో చర్చనీయాంశం అయ్యాయి.

2లో...



# మానవత్వం మంట కలిసింది

- వీధి కుక్క నోట నవజాత శిశువు
- భువనగిరి నడిరోడ్డులో 11 గంటల రాత్రి పుట్టిన ఆడ శిశువు దారుణ ఘటన
- శిశువును రక్షించేందుకు స్థానికులు ప్రయత్నించి విఫలం

భువనగిరి, ప్రభాతవార్త : అమ్మా ! నేనేం పాపం చేశాను .. ఆడపిల్లగా పుట్టడమే నా తప్పా .. పారేయ మనసెలా వచ్చింది .. అప్పుడే పుట్టిన పసికందు మృత్యువాడిలోకి వెళ్ళిన ఆర్తనాధాలు. అప్పుడే పుట్టిన ఓ పసికందును అర్థరాత్రి వీధి కుక్క నోట కరుచుకొని శుక్రవారం భువనగిరి పట్టణంలోని ఆర్.బి.నగర్‌లో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం అర్థరాత్రి సుమారు 11 గంటల ప్రాంతంలో ఆర్.బి.నగర్ నుండి రామస్వామి హోటల్ వైపుకు ఓ వీధి కుక్క అప్పుడే పుట్టిన నవజాత శిశువును నోట కరుచుకుని వెళ్తుండగా స్థానికులు గమనించి పాపను రక్షించడానికి ప్రయత్నం చేశారు.

2లో...

## గంజాయి విక్రయిస్తున్న వ్యక్తుల అరెస్టు



చౌటుప్పల్, ప్రభాతవార్త : చౌటుప్పల్‌లో గంజాయి విక్రయిస్తున్నట్లు వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు పట్టణంలో డిప్యూటీ ఎక్సైజ్ శాఖ కమిషనర్ ఎ.శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి నవీన్‌కుమార్‌ల ఆదేశాల మేరకు శనివారం రామన్నపేట ఎస్‌హెచ్‌ఓ నాగలత ఆధ్వర్యంలో ఎక్సైజ్ టీం పట్టణంలో తనిఖీలు నిర్వహించారు.

2లో...

## అమరవీరుల త్యాగాలు మరువలేనివి

- శాంతి భద్రత పరిరక్షణలో నిత్య పోరాటం
- పోలీస్ అమరుల త్యాగాన్ని స్మరిస్తూ నివాళులు
- అమరవీరుల కుటుంబ సభ్యులను జిల్లా కలెక్టర్, ఎస్పీ పరామర్శ



16లో...

## ఫీజులు ఎక్కువ .. చదువులు తక్కువ

- కనీస వసతులు లేని పాఠశాలలు
- అర్హత లేని టీచర్ల బోధన
- నియంత్రణ పట్టని అధికారులు



16లో...

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 21 ప్రభాతవార్త : హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ప్రైవేట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలల తీరు ఫీజులు ఎక్కువ, చదువులు తక్కువ అన్న చందంగా మారింది. నియోజక వర్గంలోని హుజూర్‌నగర్, మఠంపల్లి, మేళ్లచెరువు, నేరేడుచర్ల, పాలకీడు, గరిడేపల్లి మండలాల్లో 40కిపైగా ప్రైవేట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలు ఉన్నాయి. కరోనా తర్వాత గత కొన్ని సంవత్సరాలుగా ఇక్కడ ఉన్న ఇంగ్లీష్ మీడియం పాఠశాలలు టెక్నో, కాన్సెప్ట్, గ్రామర్, ఒలంపియాడ్, ఐఐటి ఫౌండేషన్ వంటి రకరకాల పేర్లతో బోర్డులు పెట్టి విద్యార్థులను చేర్చుకొని ఆ తర్వాత ఆ ఫీజు ఈ ఫీజు అంటూ వేల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నారు.

# అనుకున్నంత అయ్యింది

మొదటి పేజీ తరువాయి

ఈక్రమంలోనే నల్లగొండ ఎంపి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, బిఆర్ఎస్ అసమ్మతి నేతలను తమవైపుకు తిప్పుకునేందుకుగాను మాజీ ఎమ్మెల్యే చందర్‌రావు ఇంటికి వెళ్లిన సంగతి తెలిసిందే. వారి తో ఉత్తమ్ సమావేశమయ్యి చర్చించారు. పలు హామీలు కూడా ఇచ్చినట్లు సమాచారం. కాంగ్రెస్‌లోకి రావాల్సిందిగా వారిని ఉత్తమ్ ఆహ్వానించారు. ఈనేపథ్యంలో బిఆర్ఎస్ అసమ్మతి నేతలంతా శనివారం పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు పాత్రికేయుల సమావేశంలో ప్రకటించారు. నేడు ఎంపి ఉత్తమ్ తమ కోదాడు మాజీ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి సమక్షంలో వారు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నారు. నియోజకవర్గంలోని పలు మండలాల ఎంపిపిలు, జడ్‌పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, పలువురు మున్సిఫల్ కౌన్సిలర్లు నేడు కాంగ్రెస్‌లో చేరేందుకు రంగం సిద్ధమైంది. ఇకనుంచి కోదాడు రాజకీయం మరింత వేడెక్కనుంది. చందర్‌రావు సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన నాయకులు, ఈక్రమంలో వారంతా బిఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరుతుండటంతో రాజకీయ సమీకరణాలు మరింత మారనున్నాయి. నియోజకవర్గంలో ప్రధాన పోటీ బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య నెలకొనే అవకాశాలు కనిపిస్తున్నాయి. బిఆర్ఎస్ అసమ్మతి వర్గీయులు రాజీనామకు పార్టీ పరంగా అనేక కారణాలు లేకపోలేదు. వేనేపల్లి చందర్‌రావుతో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ సయోధ్య కుదుర్చుకునేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. అదేవిధంగా బిఆర్ఎస్ అధిష్ఠానం బుజ్జగించినప్పటికి అసమ్మతి నేతలు ఆలకించలేదు. అభ్యర్థిని మార్చాలని పట్టుబట్టటంతో అధిష్ఠానం కూడా వదిలివేసినట్లు సమాచారం.సీనియర్ బిఆర్ ఎస్ నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, పార్టీని వీడుతున్నారంటే బిఆర్ఎస్‌కి షాక్ అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అసమ్మతి వర్గీయులంతా పార్టీని వీడుతుండటంతో ఎన్నికల్లో పోటీ చేస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థికి ఒక స్పష్టత వచ్చింది. ఇదిఇలావుండగా గతంలో కాంగ్రెస్ పార్టీ నుంచి గెలుపొందిన పలువురు ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్‌లో చేరారు. తిరిగి వారు సొంతగూటికి వస్తున్నారు. ఈక్రమంలో ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మరింత బలం చేకూరనుంది. రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేసిన చరిత్ర కోదాడు నియోజకవర్గానికి ఉంది. ఈనేపథ్యంలో జరగబోయే ఎన్నికలను ఆయా పార్టీల అభ్యర్థులు ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ప్రచారం ముమ్మరం చేయనున్నారు.ఇకముందు పార్టీలోకి వలసలు కూడా పెరిగే అవకాశాలు లేకపోలేదు.

# మానవత్వం మంట కలిసింది

మొదటి పేజీ తరువాయి

కానీ అప్పటికే పాప మృతిచెందడంతో సమాచారాన్ని పోలీసులకు అందజేశారు. పోలీసులు మృతిచెందిన శిశువును జిల్లా ఆసుపత్రిలో మార్చురీలో భద్రపరిచారు. శిశువును కుక్క ఎక్కడి నుండి తీసుకువచ్చింది. ఆసుపత్రి నుండా .. లేక ఎవరైనా శిశువును తీసుకువచ్చి పడవేసారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఏది ఏమైనా ఇలాంటి సంఘటనలు జరగడం జిల్లా కేంద్రంలో పరిపాటిగా మారిపోయింది. గత ఆగష్టు 5న జిల్లా కేంద్రంలోని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ భవనం ముందు మధ్యాహ్నం 1 గంట ప్రాంతంలో శిశువును కుక్కలు తిన్న సంఘటన మరువకముందే మరో సంఘటన చోటు చేసుకోవడం విచారకరమని పట్టణ ప్రజలు అంటున్నారు. జిల్లాలో మూడు నెలల వ్యవధిలోనే రెండు సంఘటనలు జరగడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నాయని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. జిల్లా వైద్యాధికారి (డీఎంహెచ్‌వో), జిల్లా బాలల సంరక్షణ అధికారి (డీసీపీవో), జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి (డీడబ్ల్యువో), బాలల పరిరక్షణ కమిటీ (సీడబ్ల్యూసీ), జిల్లా పోలీసు యంత్రాంగాలు పిల్లల కోసం పనిచేస్తున్నాయా ..? ఇలాంటి సంఘటనలు పునరావృతం కావడం చాలా విచారకరం అని ప్రజాసంఘాలు, నాయకులు, సామాజిక కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**సమగ్ర విచారణ జరిపించాలి : కొండారి వెంకటేష్ .. పారా లీగల్ వాలంటీర్**



జిల్లాలో బాలల పరిరక్షణ, బాలల హక్కులు కాపాడుటకు కోసం ప్రత్యేక ప్రణాళికలు లేకపోవడం విచారకరమని పారా లీగల్ వాలంటీర్ కొండారి వెంకటేష్ అన్నారు. జిల్లాలో అనేక బాల్య వివాహాలు జరుగుతున్నా .. బడి ఈడు పిల్లలు బాలలు బడి మానేసి బాల కార్మికులు పనిచేస్తున్నా .. భిక్షాటన చేస్తున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉంటున్నారని ఆయన ఆరోపించారు. జిల్లా వైద్యాధికారులు ప్రైవేటు ఆసుపత్రిపై పర్యవేక్షణ కొరవడిందని ఆయన ఆరోపించారు. ఆగష్టులో జరిగిన సంఘటన బాధ్యులను గుర్తించడంలో పోలీసులు విఫలమయ్యారని ఆయన అన్నారు. ఆగష్టు సంఘటన బాధ్యులను పట్టుకుని వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటే అక్టోబర్‌లో ఈ సంఘటన జరిగేది కాదని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నేరస్తులను గుర్తించి వారిని చట్టప్రకారం శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. పిల్లల హక్కుల పరిరక్షణ కోసం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రణాళికలతో కార్యాచరణ రూపొందిస్తామని ఆయన తెలిపారు. ఈ దేశంలో ప్రతి పౌరుడికి స్వేచ్ఛగా జన్మించడం, స్వేచ్ఛగా జీవించడం, మరణించిన తరువాత కూడా గౌరవంగా దహన సంస్కారాలు పొందే హక్కు ప్రతి పౌరుడికి ఉందని ఆయన అన్నారు.

# కోదాడలో బీఆర్ఎస్ పార్టీ అసమ్మతి తీవ్ర రూపం

**మాజీ ఎమ్మెల్యేతో పాటు ముఖ్య నేతలు మూకుమ్మడి రాజీనామా**

**కోదాడ రూరల్ ప్రభాతవార్త:** కోదాడలో బిఆర్ఎస్ పార్టీకి గట్టి ఎదురు దెబ్బ తగిలింది. ఆ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావుతో పాటు రాష్ట్ర కార్యదర్శి ఎర్నేని వెంకటరత్నం బాబు, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, మహబూబ్ జానీ, అల్తాఫ్ హుస్సేన్, పలువురు ప్రజాప్రతినిధులు, ముఖ్య నేతలు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. అధికార పార్టీ ఎమ్మెల్యే తీరుతో విసుకు చెంది, రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. శనివారం పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 2018లో జరిగిన ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం మేరకు కోదాడ అభ్యర్థిగా ఎమ్మెల్యే బొల్లం విజయం కోసం అందరం సమిష్టిగా కృషి చేశామని, గెలిచిన నాటి నుండి పార్టీలో తమకు ప్రాధాన్యం లేకుండా చేసి అతనికి వ్యతిరేకంగా చేసిన వారిని చేరదీసి పదవులు ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో మున్సిపల్ చైర్మన్, మార్కెట్ కమిటీ చైర్మన్, ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచులు, సింగిల్ విండో చైర్మన్‌లను వారి విధులు వారిని చేసుకోనివ్వకుండా అడుగడుగునా అడ్డుపడుతూ ప్రజా ప్రతినిధులను అవమానపరిచారని అన్నారు. అధిష్ఠానం దృష్టికి కోదాడ అభ్యర్థిని మార్చాలంటూ ఎన్ని సార్లు తీసుకువెళ్లిన పట్టించుకోకపోవడంతోనే ఈరోజు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నట్లు తెలిపారు. రాజీనామా చేసిన వారిలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, రాష్ట్ర కార్యదర్శి ఎర్నేని వెంకటరత్నం బాబు, మాజీ డీసీసీబీ చైర్మన్ ముత్తవరపు పాండు రంగారావు, మహబూబ్ జానీ, అల్తాఫ్ హుస్సేన్, మోతే ఎంపీపీ ఆశ, అనంతగిరి ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్‌రావు, నడిగూడెం జడ్పీటీసీ బాణాల కవిత నాగరాజు, అనంతగిరి జడ్పీటీసీ ఉమా, శ్రీనివాస్ రెడ్డి, నల్లజాల శ్రీనివాసరావు, ఎర్రారం పీఏసీఎస్ చైర్మన్ కొన్సిలర్, గుండపునేని నాగేశ్వరరావు, పుల్లూరి అచ్చయ్య, లింగారెడ్డి సత్యనారాయణ, దండా వీరభద్రం, అంబటి కర్ర శ్రీనివాసరావు, కనగాల నరసింహారావు తదితరులు రాజీనామా చేశారు.



# ఫీజులు ఎక్కువ .. చదువులు తక్కువ

ఇటీవల కాలంలో ఇక్కడ కొన్ని కార్పొరేట్ పాఠశాలలు ఏర్పడటంతో పాఠశాలల మధ్య పోటీ పెరిగి చదువుల దందా పెరిగింది. విద్యాహక్కు చట్టం ప్రకారం ఉండాల్సిన ఉపాధ్యాయుడు- విద్యార్థుల సంఖ్య నియమాలు ఎక్కడ లేవు. వాస్తవంగా విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రాథమిక విద్య బోధనలో భాగ ంగా ఒక తరగతి గదిలో 35 మంది, హైస్కూల్ స్థాయిలో 40 మంది మాత్రమే ఉండాల్సి ఉండగా ఒక్కో తరగతిలో 50 నుండి 100 మంది విద్యార్థు లను ఇరుకు గదులలో ఉంచి విద్యాబోధన చేస్తున్న పరిస్థితి ఉంది. ఈ పాఠశాలలో ఆయా సబ్జెక్ట్ టీచర్లతోపాటు వ్యాయామ ఉపాధ్యాయుడు ఉండాలి. కానీ చాలా పాఠశాలల్లో రెండు, మూడు సబ్జెక్టులను ఒకే టీచర్‌తో బోధిస్తున్న పరిస్థితి ఉంది. అంతేగాకుండా ఈ పాఠశాలల్లో ఫీజుతోపాటు దోబీ, వాటర్, బస్ సౌకర్యం ఏర్పాటు చేసి ఆ ఫీజులను కూడా అక్రమంగా వసూలు చేస్తున్నారు.

**కనీస వసతులు లేని పాఠశాలలు...**

ఈ ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లో కావలసిన అర్హులైన టీచర్లు, తరగతి గదులు, క్రీడా ప్రాంగణం, టాయిలెట్లు ఇక్కడ ఉండటం లేదు. శిక్షణ పొందిన, అర్హత కలిగిన టీచర్లు అనుమతుల కాగితాలపై మాత్రమే కనిపిస్తున్నారు కానీ బోధనలో వారు ఉండరు. రకరకాల కరపత్రాలతో ప్రచారం చేస్తూ విద్యార్థుల తల్లిదం డ్రులను ఆకర్షించి పాఠశాలలో చేర్పుకుంటున్న యాజమాన్యాలు విద్యా హక్కు చట్టం ప్రకారం ఉండాల్సిన నిబంధలేవీ పట్టించుకోవడం లేదు. దీని వలన పాఠశాలలో విద్యా బోధన సక్రమంగా జరగడం లేదు. ముఖ్యంగా 10వ తరగతి పబ్లిక్ పరీక్షలలో సెంటర్లలో పైరవీలతో మాస్ కాపీయింగ్‌కు పాల్పడుతూ అధిక మార్కులు విద్యార్థులకు వచ్చేలా చేస్తూ తామేదో గొప్పగా విద్యార్థులను తీర్చిదిద్దినట్లు కరపత్రాలను ప్రచురించి అడ్మిషన్లు పెంచుకునేలా ప్రచారాలు చేసుకుంటున్నారు. వాస్తవంగా ప్రతి పాఠశాలలో ఫీజుల వివరాలను నోటీస్ బోర్డులలో తల్లిదండ్రులకు కనిపించేలా పెడుతున్న దాఖలా ఎక్కడా లేదు.

**అర్హత లేని టీచర్లచే బోధన ....**

నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో, పట్టణాల్లో వెలసిన ఇంగ్లీష్ మీడియం పాఠశాలల్లో శిక్షణ పొందిన అనగా బిఈడి, డిఎడ్ చేసిన టీచర్లు లేని పరిస్థితి ఉంది. అలాగే ఈ కోర్సు లు చదివిన వారు టెట్‌లో అర్హత సాధిస్తేనే విద్యాబోధన చేయాలనే నిబంధనలు పట్టడం లేదు. వాస్తవంగా ఇంటర్‌తోపాటు డిఎడ్ చేసిన వారు 1 నుండి 5వ తరగతుల వరకు ప్రైమరీ టీచర్‌గా టెట్ అర్హత పొంది వారికి బోధించాలి. డిగ్రీతోపాటు బిఈడి పూర్తి చేసి టెట్ అర్హత పొందిన వారు హైస్కూల్ స్థాయిలో 6నుండి 10వ తరగతి విద్యార్థులకు బోధించాలి. అర్హతలున్నా టీచర్లయితే ఎక్కువ జీతాలు అడుగుతారని తక్కువ వేతనాలకు ఇంటర్, డిగ్రీ పూర్తి చేసిన వారితో ఈ పాఠశాలల్లో విద్యాబోధన చాలా చోట్ల జరుగుతుంది. ప్రభుత్వ అనుమతి పొందినపుడు ఉన్న టీచర్లు ఎవరు తరగతి గదిలో బోధన చేయని పరిస్థితి ఉంది. చాలా చోట్ల టీచర్లకిచ్చే జీతాలు కొన్ని చోట్ల గుమాస్తాలకిచ్చే వేతనాలకంటే తక్కువ ఉన్నాయని అనేక మంది ప్రైవేట్ టీచర్లు బాధపడుతున్న పరిస్థితులున్నాయి. పాఠశాల సెలవుల్లో, వేసవి సెలవుల్లో ప్రచారంలో టీచర్లను ఉపయోగించుకుంటూ యాజమాన్యాలు విదే శ్రతర పనులకు ఉపయోగించుకుంటూ జీతాలు మాత్రం అరకొర చెల్లిస్తున్నారు.

**- నియంత్రణ పట్టని అధికారులు ....**

ప్రైవేట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలు వేలాది రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ దోపిడి చేస్తున్నా నియంత్రించాల్సిన విద్యాధికారులు ఎలాంటి నియంత్రణ చర్యలు లేకపోవడంతో వారి దోపిడిని అడ్డుకునే వారే కరువయ్యారు. ఈ పాఠశాలల్లో నిబంధనలకు విరుద్ధంగా ఫీజులతోపాటు పుస్తకాలు, నోట్స్ లు, టైలు, బెల్ట్‌లు వంటివి అమ్ముతున్నా అధికారులు ఏం చేయలేని పరిస్థితి ఉంది. ప్రభుత్వ సెలవుల్లో పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్నా అధికారులు చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తుండటంతో టీచర్లు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నియంత్రించాల్సిన అధికారులు

ఈ విషయంలో భారీగా ముడుపులు తీసుకుంటున్నట్లు ఆరోపణలు వినవస్తున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యా హక్కు చట్టాన్ని స క్రమంగా అమలు చేసి ప్రైవేట్ పాఠశాలల అక్రమాలను అరికట్టి విద్యార్థుల తల్లిదండ్రులను కాపాడాలని పలువురు కోరుతున్నారు.

# గంజాయి విక్రయిస్తున్న వ్యక్తుల అరెస్టు

మొదటి పేజీ తరువాయి



ఈ సందర్భంగా అనుమానితంగా స్కూటీపై వెళ్తున్న ఓ వ్యక్తిని పట్టుకుని తనిఖీ చేయగా అతని వద్ద 1.5 కిలోల ఎండు గంజా లభించింది. అతడి వివరాలు అడుగగా వాంకుడోతు మోహన్‌గా వివరించారు. అతడిని అదుపులోకి పూర్తిగా విచారణ చేయగా ఇతడికి గంజా ఎలా వచ్చిందన్న విషయంపై విచారణలో బోదుల సంజీవ పేరు తెలుపగా అడిది వద్దకు తీసుకెళ్లి తనిఖీ చేయగా సంజీవ వద్ద సైతం ఎండు గంజాను విక్రయిస్తూ పట్టుబడ్డాడు. వీరిని ఇరువుని పూర్తి స్థాయిలో విచారణ చేపట్టగా తమకు పంపర్తి సాయికుమార్, టి.సాయికుమార్; నడవటి విశ్వేష్‌ల వద్ద నుంచి గంజా కొనుగోలు చేసి జీవనోపాధి కోసం విక్రయించడం జరుగుతుందని తెలిపారు. వారి వివరాలు తెలుపాలని కోరగా గంజా కోసం ఛత్తీష్‌ఘడ్ సరిహద్దుకు వెళ్లారని, ప్రస్తుతం భూపాలపల్లికి వచ్చినట్లు తెలుపగా అక్కడి పోలీసుల సహకారంతో పి.సాయికుమార్,టి.సాయికుమార్, విశ్వేష్‌లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 3.2 కిలోల గంజా, మూడు బైకులు, ఒక కారు, నాలుగు ఫోన్లను స్వాధీనం చేసుకుని కోర్టుకు తరలించినట్లు సిఐ నాగలత తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ పోలీసులు శంకర్, శోభారాణి, తిరుమలేష్, రజిని, వీరయ్య, స్వప్న, గోపినాథ్‌రెడ్డి, అనిల్‌కుమార్, క్రిష్ణారెడ్డి తదితరులున్నారు.

# రవిందర్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

**-బీఆర్ఎస్ మేనిఫెస్టో పేద ప్రజలకు వరం**

**-అరవై ఏండ్లలో జరగని అభివృద్ధి అయిదేండ్లలో బీఆర్ఎస్ హాయంలో జరిగింది**

**-ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి**



*పెద్దఅడిశర్లపల్లి,అక్టోంబర్21,ప్రభాతవార్త:*
దేవరకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి రమావత్ రవిందర్ కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి, పిఏసీఎస్ చైర్మన్,బీఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు యల్గూరి వల్లపురెడ్డి అన్నారు.శనివారం నాడు మండలం లోని చిల్కమర్రి, రోళ్ళకల్, అంగ డిపేట, బాలాజీనగర్‌తండా, మూనవత్ తండా, పిఏపల్లి, రాంపురం, ఎర్రటుంగ తండా, దుగ్యాలు, తిరుమలగిరి, మేడారం గ్రామంలోని ముఖ్య కార్యకర్తల సమావేశాలు నిర్వహించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి రమావత్ రవిందర్‌కుమార్ గెలుపు కోసం మండలంలోని ప్రతి కార్యకర్త ఒక సైనికుల్లా పని చేయాలని, బీఆర్ఎస్‌పార్టీ మేనిఫెస్టోను మండలం లోని ప్రతి గడప గడపకు తీసుకవెళ్లి ఎమ్మెల్యే అభ్యర్థి రవిందర్ కుమార్ గెలుపుకోస ం కృషి చేయాలని కార్యకర్తలకు వారు పిలుపునిచ్చారు, నియోజకవర్గంలోని అన్ని మండలాల కంటే పిఏపల్లి మండలంలో ఎమ్మెల్యేకు భారీ మోజార్టిని అందించాలని కార్యకర్తలకు సూచించారు,కావున ప్రతి కార్యకర్త,ముఖ్య నాయకులందరు అహోర్నిశలు పార్టీ కోసం కష్టపడాలని కోరారు, దేవరకొండ ఖిల్లా మీద,పిఏపల్లి మండలం లో గూలాబీ జెండాను మళ్లీ ఎగరవేయాలని కోరారు,ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అర్వపల్లి సరితనర్సి ంహ్మా, కోదండపురం ఆలయకమిటి సభ్యులు ముచ్చర్ల ఏడుకొండల్‌యాదవ్,బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తోటకూరి పరమేష్, సీనియర్ నాయకులు ముత్యంరావు, పాల్వాయి రంగారెడ్డి, గోర్ల శ్రీనివాస్, పిఏసీఎస్ డైరెక్టర్ తేరా మణిపాల్‌రెడ్డి, మార్కెట్ కమిటి సభ్యులు యర్ర యాదగిరి,బీసీ సెల్ మండల అద్యక్షులు బొడ్డుపల్లి మహేందర్, అని ్న గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు,మండల నాయకులు బోల్లిగోర్ల కొండల్, రహిమ్, కర్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# దుర్గాదేవి మండపం వద్ద అన్నదానం

*చౌటుప్పల్, అక్టోబర్ 21 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 11వ వార్డులో ఏర్పాటు చేసిన శ్రీ దురా ్గదేవి నవరాత్రోత్సవాల్లో భాగంగా శ్రీ దుర్గాదేవి మండపంలో శనివారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్ తాడూరి శిరీష పరమేష్, ఎండి.బాబా షరీఫ్‌లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ కార ్యక్రమంలో బిఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, పిల్లలమర్రి ధనూష్, సుర్వి పృధ్వీ, జంగయ్య, కాలనీ వాసులు తదితరులున్నారు.

# సాగర్‌లో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

*నాగార్జునసాగర్, అక్టోబర్ 21, ప్రభాతవార్త:*



నాగార్జునసాగర్ విజయపురి టౌన్ పోలీస్ ఆధ్వర్యంలో శనివారం పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగార్జునసాగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బీసన్న మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పైలాన్ పిల్లర్ నుండి బస్టాండ్ వరకు కొవ్వత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో సాగర్ టౌన్ ఎస్సై సంపత్ గౌడ్, ఎస్‌పిఎఫ్ ఎస్ఐ విజయ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

**-చిల్కమర్రి,సూరేపల్లి గ్రామాలలోని ముఖ్యనేతలు కాంగ్రెస్‌లోకి**

**-రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ గెలుపు ఖాయం**

**-మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్**



*పెద్దఅడిశర్లపల్లి,అక్టోంబర్21,ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో దేరవకొండ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ భారీ మోజార్టీతో గెలుస్తుందని కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు,శనివారం నాడు నూతనంగా ఏర్పడిన గుడిపల్లి నుంచి బిఆర్ఎస్ పార్టీకి భారీగా షాక్ తలిగింది,మండలంలోని చిల్కమర్రి,సూరేపల్లి గ్రామంలో నుంచి సుమారుగా 100 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ అలుగుబెల్లి శోభరాణీఏ.విరెడ్డి అద్యర్యంలో మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది,ఈ సందర్బంగా వారికి పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది,ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో ఒక్కసారి అధికారంలోకి రావాలని తల్లి సోనియాగాంధీ తెలంగాణలో గెలిచి బహుమానంగా ఇవ్వాలని అన్నారు,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగనే ఆరు గ్యారెంటీ పథకాలను తప్పకుండా అములు చేస్తేందని కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని అనా ్నరు. ఈ కార్యక్రమంలో స్ధానిక సర్పంచ్ విజయలక్ష్మి, పిఏసీఎస్ మెంబర్ యాదగిరిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పిసిసి మెంబర్,పిఏసీఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్‌రెడ్డి,జిల్లా ప్రదానకార్యదర్శి కుక్కల గోవర్ధన్‌రెడ్డి, మండల అధ్యక్షులు ఎల్లయ్య యాదవ్, పిఏపల్లి మాజీ సర్పంచ్ పల్లె సత్య నాయరణ, ధర్మారెడ్డి, సహదేవుడు, గణపురం శంకర్, నరేందర్, రాంరెడ్డి, శ్రీనివాస్ ఎల్లారెడ్డి,ఆమటి శివ,చిన్నాఅరవింద్ శ్రీను తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్‌ను గెలిపించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 20 ప్రభాతవార్త*



రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బలపరిచి ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశంను అత్యధిక మెజార్టీతో గెలిపించి నియోజకవర్గ అభివృద్ధిలో భాగస ్వాములు కావాలని నార్కట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య పిలుపునిచ్చారు.శనివారం మండలంలోని ఎ.పి.లింగోటం గ్రామంలో స్థానిక సర్పంచ్ నూకల శంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన గ్రామ శాఖ కమిటీ ఎన్నికకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయి మాట్లాడారు. ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. అనంతరం చెరుకు నాగరాజును అధ్యక్షునిగా, సాగర్ల యాదయ్య ఉపాధ్య క్షునిగా, పంతంగా జానయ్య ప్ర.కార్యదర్శిగా, కోశాధికారిగా దాసరి చిన్న రవి, యూత్ అధ్యక్షునిగా బొంగు నరేష్, ఉపాధ్యక్షునిగా సాతిరి శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులుగా బండి మహేశ్‌లతో కూడిన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కార్యక్రమంలో యల్లారెడ్డిగూడెం ఉపసర్పంచ్ వడ్డే భూపాల్ రెడ్డి, యానాల రాంరెడ్డి, గడ్డం పశుపతి, సీనియర్ నాయకులు బైరెడ్డి రాంగోపాల్ రెడ్డి, ఒరుగంటి రాములు, పంతంగి జానయ్య, సాగర్ల యాదయ్య, ఒరుగంటి మహేశ్, తోట్ల మల్లేష్, మేడబోయిన కళ్యాణ్, నిమ్మచెట్టు చిరంజీవి, తొండ సైదులు, ఇట్టబోయిన నరేష్, పోతగోని కృష్ణ, శ్రీను, కనికట మహేశ్, ఎన్ఎస్‌యు మండల అధ్యక్షుడు, శ్రీపతి గణేష్, పులిజాల రవికుమార్, రెడ్డిపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ గెలుపు కోసం పాటుపడాలి : ఎమ్మెల్యే కూసుకుంట్ల

*చౌటుప్పల్, అక్టోబర్ 21 ప్రభాతవార్త*
కెతెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికి వివరించి రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ హైట్రిక్ విజయం సాధించేలా పాటుపడాలని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక జయశ్రీ గార్డెన్స్‌లో మున్సిపల్ బిఆర్ఎస్ శాఖల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపుతో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. రానున్న ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేస్తూ భారీ మెజార్టీతో గెలిపించేలా పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా 17వ వార్డుకు చెందిన కాలెట్ల నాగరాజు, రాణి దంపతులతో పాటు ఎస్‌కె.యూసుఫ్ బాబా, సలీం, మైముద్, చాంద్‌పాషా, గోపి, ఈశ్వర్‌లు సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కూసు కుంట్ల సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, దయాకరా చారి, పలువురు కౌన్సిలర్లు, నాయకులు వెంకటేశం, రంగారాములు, మహిపాల్‌రెడ్డి, మంగయ్య తదితరులున్నారు.



# దుర్గామాత మండపాల వద్ద కుంభం ప్రత్యేక పూజలు

*బీబీనగర్, అక్టోబర్ 21 ప్రభాతవార్త*



దేవి శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా శనివారం బీబీనగర్‌లోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన దుర్గా ్గమాత శ్రీ మహాకాళీక అవతారంలో దర్శనం ఇచ్చారు. మండపాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, ప్రముఖ వ్యాపారవేత్త కాసుల ఆంజనేయులు గౌడ్‌లు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనతరం ఉత్సవ కమిటీ ప్రతినిధులు వారిని ఘనంగా సత్కరించారు. అదే విధంగా మండల కేంద్రంలోని హారిక స్కూల్ సమీపంలో ఏర్పాటు చేసిన దుర్గామాత వద్ద కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి సందిగారి బస్వయ్య, ఎంపిటిసి గోళి నరేందర్‌రెడ్డి, టంటం భార్గవ్, బెండ ప్రవీణ్, బద్దం వాసుదేవరెడ్డి, ఎర్రం మనోహర్, సోమ్ శివ యువజన సంఘాల ప్రతినిధులు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు తదితరులున్నారు.

# గెలుపు ఖాయం, మెజారిటీయే మీ బాధ్యత

## -కోదాడ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్

*కోదాడ రూరల్ ప్రభాతవార్త:*



శనివారం పట్టణంలోని గునుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మల్లయ్య యాదవ్ పాల్గొని శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. తాను గెలిచిన నాటి నుండి నిత్యం ప్రజల వెన్నంటి ఉంటూ నేరుగా సంక్షేమ పథకాలను వారి ఇండ్లకే వెళ్లి అందజేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అయితే ఓటమిపాలైన కాంగ్రెస్ నాయకురాలు నియోజకవర్గ ప్రజలతోపాటు కనీసం ఆ పార్టీ కార్యకర్తలను కూడా పట్టించుకోని విషయాన్ని గుర్తు చేశారు. నాలుగున్నర సంవత్సరాల వరకు గుర్తురాని ప్రజలు ఎన్నికలు రాగానే మళ్లీ అధికార వాంఛతో తనకు ఓటు వేయాలని అభ్యర్థిస్తుంటే ఆ పార్టీ కార్యకర్తలే అసహనం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. తనపై ప్రజలకు ఉన్న ఆదరాభిమానంతో ఓడిపోతాననే భయంతో నమ్మి ఓట్లేసిన ప్రజలను గాలికి వదిలేసి 2014లో అర్ధరాత్రి కోదాడను వదిలి హుజూర్నగర్‌కు పారిపోయిన ఘన చరిత్ర ఉత్తమ్ అని ఎద్దేవా చేశారు. హత్య రాజకీయాలకు సాండ్ వైను మైను ప్రైవేట్ క్లబ్బులకు తెర తీసన ఉత్తమ్ దొంగే దొంగ అన్నట్లుగా తనపై చేస్తున్నారని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సిరిపురంలో హత్య రాజకీయాలకు తెర లేపి శవాలపై పేలాలు ఏరుకున్నట్టుగా వ్యవహరించిన ఉత్తమ్‌కు ఓట్లు అడిగే అర్హత లేదన్నారు. చీకటి ఒప్పందంతో ఇక్కడ పెద్ద మనుషులు అనుకునే నాయకులు ఉత్తమ్‌తో కలిసి ఎన్ని కుట్రలు చేసిన ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ధ్వజమెత్తారు. మంత్రి పదవుల కోసం తల్లి పాలు తాగి రొమ్ము గుద్దినట్లుగా సొంత పార్టీని వదిలి బేర సారాలాడిన ఆయన సతీమణికి పరాభవం తప్పదన్నారు. ప్రస్తుత రాజకీయాలకు నీవు సరిపోవని, అప్పటి అధిష్టానం 2014లో తనకు టికెట్ ఖారారు చేస్తే పక్కలో బల్లెంల ఉత్తమ్‌తో చీకటి ఒప్పందం చేసుకొని ఊడగొట్టిన కుటిల చరిత్ర మరో పెద్ద మనిషిదని ఆయన ఎవరో అందరికీ తెలిసిందే అన్నారు. ప్రతి ఎన్నికలోను కోదాడ పట్టణ ప్రజలు మెజారిటీ ఇచ్చారని, తానే రుణపడి ఉంటానని, మరింత మెజారిటీ వచ్చే విధంగా ఈ 35 రోజులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు నూతన ఎన్నికల ప్రణాళికను ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించే బాధ్యత శ్రేణులకు అప్పగిస్తామని అన్నారు. సీనియర్ రాజకీయ నాయకుడు, మాజీ సర్పంచ్ సత్యబాబు అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో నాయకులు నయీం మధుసూదన్, దేవమణి పద్మజ, గట్ల కోటేశ్వరరావు, యువతుల కృష్ణయ్య, బెజవాడ, శ్రవణ్, గంధం పాండుతో పాటు బూత్ కమిటీ బాధ్యులు కౌన్సిలర్లు ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల ఆశయాలను సాధించాలి

*కోదడ రూరల్ ప్రభాతవార్త:*

పోలీస్ అమరవీరుల ఆశయాలను సాధించాలని కోదడ డిఎస్‌పి బి ప్రకాష్ పిలుపునిచ్చారు. శనివారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక స్టేషన్‌లో సబ్ డివిజన్ పోలీసులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సమాజం రాష్ట్రం దేశ భద్రతల విషయంలో పోలీసుల పాత్ర ప్రముఖమైనదన్నారు. వివిధ విభాగాల పోలీసులు పలు రకాలైన సేవలను అందిస్తూ దేశాన్ని కాపాడుతున్నారన్నారు. పోలీసులు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ప్రజలకు సేవ చేస్తారని కొనియాడారు. రాబోయే ఎన్నికల సమయంలో ప్రజలందరూ పోలీస్ విభాగానికి తమ వంతు సహకారాన్ని అందించాలని ఆయన కోరారు. ప్రతి ఒక్క పోలీస్ అమరవీరుల ఆశయాలను సాధించే దిశగా కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా సబ్ డివిజన్ పరిధిలోని కోదాడ టౌన్ రూరల్ గరిడేపల్లి హుజూర్నగర్ నేరేడుచర్ల పాలక



వీడు మఠంపల్లి మేళ్లచేరువు తదితర ప్రాంతాల నుండి సమారు 120మంది రక్తదానం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని సిఐలు ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సరస్వతిమాత ఆలంకారంలో దుర్గామాత

*కట్టంగూర్, అక్టోబర్ 21 ప్రభాతవార్త*



దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజైన శనివారం రోజున అమ్మవారు సరస్వతిమాత అలంకారణంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మండలకేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణస్వామి దేవస్థానం, శ్రీసాయిమణికంఠదేవస్థానం, శ్రీఉమానాగలింగేశ్వరస్వామి ఆలయంలో ప్రతిష్టించిన దుర్గామాత అమ్మవారి దగ్గర ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారి సేవలో తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు శ్రీరామడుగు శ్రీనివాస్‌శర్మ, కొట్టూరు సత్యనారాయణశర్మ, పెండ్యాల శివప్రసాద్‌శర్మలతోపాటు మాజీ సర్పంచి జెల్లా అంజమ్మముత్తిలింగయ్య, మాజీ ఎంపిటిసి జెల్లా ఇందిరమ్మ, రాపోలు వెంకటేశ్వర్లు దంపతులు, జిల్లా మహిళా కా ంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షురాలు బొడ్డుపల్లి జానకమ్మ, కడవేరు పూలమ్మ, పొడిచేటి నాగేశ్వరి, పిల్లలమర్రి వజ్రమ్మ, మద్దెల పద్మ, రాపోలు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గుడిబండ గ్రామంలో భారి ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరికలు

-కాంగ్రెస్ పార్టీలో చేరిన గుడిబండ సర్పంచ్

*కోదాడ రూరల్ ప్రభాతవార్త:*



మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో సమారు 100కుటుంబాలు ఇతర పార్టీలను వీడి కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆధ్వర్యంలో శనివారం చేరారు. ఈ సంద్భంగా గ్రామ సర్పంచ్ అలివేలు మంగమ్మ, గ్రామానికి చెందిన కుక్కడపు నాగరాజు, హాసన్ అలీ, సిద్దు, నాగిరెడ్డి, పులి తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మినారాయణ రెడ్డి, పార సీతయ్య, మండల పార్టీ అధ్యక్షుడు తుమాటి వరప్రసాద్ రెడ్డి, పెద్దబ్బాయి, ఈర్ల సీతారాం రెడ్డి, రామకృష్ణ రెడ్డి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ తోట శ్రీను, పాలూరి సత్యనారాయణ, కుక్కడపు సైదులు, బాగ్దాద్ తదితరులు పాల్గొన్నారు.




## లలిత త్రిపుర సుందరీదేవిగా భక్తులకు దర్శనం

*నడిగూడెం అక్టోబర్ 21 ప్రభాతవార్త*

మండలంలో దేవీ నవరాత్రుల వేడుకలు ఘనంగా భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. శనివారం దుర్గాదేవి లలితా త్రిపురసుందరీదేవిగా భక్తులకు దర్శనమిచ్చా ్చరు. ఈ సందర్భంగా పలువురు దంపతులు పీటలపై కూర్చుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. నడిగూడెం, రామాపురం, రత్నవరం, సిరిపురం, వల్లాపురం తదితర గ్రామాల్లో శరన్నవరాత్రి వేడుకలు కొనసాగుతున్నాయి. పలు గ్రామాల్లో మహా అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. భక్తులు పెద్ద సంఖ య లో అన్నదానంలో పాల్గొన్నారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిసాయి.

## నీరు నిలిపివేతతో ఎండుతున్న వరిపైర్లు

*నడిగూడెం అక్టోబర్ 21 ప్రభాతవార్త*

సాగర్ ఎడమకాలువ నీరు నిలిపివేయడంతో చివరి భూములకు నీరందక ఎండిపోతున్నాయని మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏపూరి సుధీర్‌అన్నారు. పంట చేతికొచ్చే సమయంలో నీరు నిలిపివేయడంతో రైతులు నష్టపోతున్నారన్నారు. మరో 10రోజుల పాటు నీరు విడుదల చేస్తే వరిపైర్లు ఎండిపోకుండా పంట చేతికొచ్చే అవకాశం ఉంటుందన్నారు. మండలంలోని ఎడమ కాలువ కింద చివరి భూములు ఎండిపోయే పరిస్థితికి వచా ్చయన్నారు. మరో నాలుగైదు రోజుల పాటు నీరందకపోతే పూర్తిస్థాయిలో ఎండిపోయి పెట్టిన పెట్టుబడులు పూడక రైతులు నష్టపోతారన్నారు. ప్రభుత్వం స్పందించి మరో 10రోజుల పాటు సాగర్‌నీరు విడుదల చేయాలని ఆయన కోరారు.

## సమన్వయంతో పని చేయాలి : ఎంపిపి

*చిలుకూరు, అక్టోబర్ 21 ప్రభాతవార్త ;*



అధికారులు, ప్రజా ప్రతిననిధులు సమన్వయంతో పని చేసి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎంపిపి బండ్ల ప్రశాంతి కోటయ్య అన్నారు. మండలకకేంద్రంలోని మండలపరిషత్ కార్యాలయంలో శనివారం జరిగిన సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. మండలంలోని గ్రామాల అభివృద్ధికి పార్టీలకతీతంగా పాటు పడాలని తెలిపారు. అననంతరం వివిద శాఖల అధికకారులు తమ తమ నివేదికలను సమావేశంలో చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి బొలిశెట్టి సిరీష నాగేంద్రబాబు, ఎంపిడివో ఈదయ్య, ఎఈ లక్ష్మణ్‌రెడ్డి, వివిద శాఖల అదికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## దేవి నవరాత్రులలో అన్నదానం కార్యక్రమం

*చిట్యాల, అక్టోబర్ 21, ప్రభాతవార్త:*



పట్టణంలోని శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో దసరా శరన్నవరా త్రులలో భాగంగా శనివారం అమ్మవారు లలితా త్రిపుర సుందరిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. గోధుమగడ్డ రాంరెడ్డి కుటుంబ సభ్యులు సోలిపురం గిరధర్‌రెడ్డి భవాని ఆధ్వర్యంలో మధ్యాహనం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ శీలా సత్యనారాయణ, ఆలయ అధికారి అంబటి నాగిరెడ్డి, పూజారి దౌలతాబాద్ వాసుదేవశర్మ, డైరక్టర్లు గంజి వెంకటేశం, పోకల అచ్చాలు, బుద్ద విమల కృష్ణమూర్తి, సాయిరెడ్డిప్రతాప్‌రెడ్డి, జిట్టా శేఖర్, వరకాంతం నర్సిరెడ్డిలు ఉన్నారు.

# చెయ్యి గుర్తుకు ఓటు వెయ్యండి, బీర్ల ఐలయ్యను గెలిపించండి

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

యాదగిరిగుట్ట పదో వార్డులో గడపగడప ప్రచారంలో భాగగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ఆరు గ్యారెంటీల గురించి ప్రతి ఒక్కరికి వివరించడం జరిగింది. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏ విధంగా అయితే ప్రజలకు సేవ చేసిందో రైతు రుణమాఫీ గాని, ఇందిరమ్మ ఇల్లు గాని, వితంతు పింఛను గాని, ఉచిత కరెంటు గాని వాటన్నిటిని గుర్తు చేస్తూ ఇప్పుడు మళ్ళీ అధికారంలోకి రాగానే గతంలో చేసిన దానికంటే మెరుగ్గా పనిచేస్తామని, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500లకే గ్యాస్, రూ.4వేలు చేయూత నేలవారి పింఛన్, ఇందిరమ్మ ఇండ్లు లేని వారికి ఇంటి స్థలం, రూ.5లోలు, ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం, గృహజ్యోతి, ప్రతి కుటుంబానికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్, రైతు భరోసా ప్రతియేట రైతులకు కౌలు రైతులకు ఎకరానికి రూ.15వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12వేలు, వరి పంటకు మద్దతు ధరతో కలిపి బోనస్ రూ.500తో పంట కొనుగోలు, యువ వికాసం విద్యార్థులకు 5 లక్షల విద్య భరోసా కార్డు, ప్రతి మండలంలో ఇంటర్నేషనల్



స్కూల్, మహాలక్ష్మి మహిళలకు ప్రతినెల రూ.2500 వారి అకౌంట్లో జమ చేయడం మొదలకు వాటి గురించి వివరంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీర్ల అనిత, ఐఎస్టియుసి జిల్లా అధ్యక్షులు సుదుగు జీవన్ రెడ్డి, పీఏసీఎసన వైస్ చైర్మన్ కాటబత్తిని ఆంజనేయులు, వంగపల్లి అరుణ్, ఆకుల గణేష్, గుడ్ల నరేష్‌కుమార్, సయ్యద్ మహమూద్, బూడిద మధు, ప్రశాంత్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంజ నర్సయ్య ఫౌండేషన్ ఆర్థిక సాయం


రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం కాల్వపల్లి గ్రామంలో మరణించిన కాన్నాజ్ సిద్ధయ్య కుటుంబానికి శనివారం ఇంజ నరేష్ రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాల్వపల్లి వార్డు సభ్యులు కళ్లెం పాండు, కళ్లెం బిక్షపతి, కళ్లెం యాదగిరి, యువనాయకుడు ఇంజ రాజు, పోచయ్య, వెంటయ్య, వడ్లకొండ బాల నర్సమ్మ, ఇంజ భాస్కర్, ఇంజ చింటూ, వేల్పుల జయంత్ తదితరులు పాల్గొన్నారు.

## బీర్ల ఐలయ్య గెలుపు కోరుతూ పూజలు

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం బేగంపేట గ్రామ శివాలయంలో చల్లురు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బింగి కరుణాకర్ దంపతులు ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల ఐలయ్య 54వేల మెజారిటీతో గెలుపొందాలని అభిషేకం చేశారు. గెలుపు కోరుతూ ప్రత్యేక పూజలు చేశారు.

## కుర్రారంలో బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం సాయం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం కుర్రారం గ్రామంలో గడ్డం దయాకర్ తండ్రి మల్లయ్య మరణించిన విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు శనివారం మదర్ డైర్ డైరెక్టర్ గొల్లపల్లి రాంరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు నాగిర్తి రాజిరెడ్డి, కుర్రారం సర్పంచ్ భర్త బాలస్వామి, ఉపసర్పంచ్ నర్సింహారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు రేకలపల్లి మల్లారెడ్డి, వార్డు మెంబర్ ఎర్రగుంట సునీల్ మహిపాల్ రెడ్డి పాల్గొని గొంగిడి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వారి కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సహాయం చేశారు. అనంతరం జాల గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా గొంగిడి సునీత ముఖ్యమంత్రిగా కేసీఆర్ హ్యాట్రిక్ విజయం సాధించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

## బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాలో సుమన్

చింతపల్లి ప్రభాతవార్త:



బీజేపీ రాష్ట్ర అదిష్టానం దేవరకొండ నియోజకవర్గం నుంచి భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులుగా ముగ్గురు పేర్లను బీజేపీ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ ముందు ఉంచింది. కేతావత్ లాలు నాయక్, జరుప్ల కళ్యాణ నాయక్, నేనావత్ సు మాన్ నాయక్‌లు అభ్యర్థులు పోటీ పడుతుండగా చింతపల్లి మండలం బోటి మీది తాండకు చెందిన సుమన్ నాయక్ పేరు బీజేపీ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ పరిశీలిస్తుంది. ఉపాధ్యాయుడుగా, ఆర్ఎస్ఎస్‌తో మంచి అనుబంధం, విద్యావంతుడు అయిన నేనావత్ సుమాన్ నాయక్ పేరును కూడా పరిశీలించడం విశేషం.

## దుర్గామాత పూజలో పాల్గొన్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి

పెద్దవూర, అక్టోబర్ 21 ప్రభాతవార్త:



మండలంలోని చలకుర్తి గ్రామంలో భవాని యూత్ అసోసియేషన్ సభ్యులు ఏర్పాటు చేసిన భవాని మాత మండపాన్ని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్ మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మవారి దయతో అందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలన్నారు. దుర్గాదేవి అలంకారం ఏడవ రోజు దుర్గతులను నాశనం చేసే శ్రీదుర్గాదేవి అలంకారం..రురుకుమారుడైన దుర్గముడు అనే రాక్షసుని సంహరించి అష్టమి రోజునే కనుక ఈ రోజును దుర్గాష్టమి అని, దుర్గమున్ని సంహరించిన అవతారం కనుక దేవని దుర్గా అని పిలుస్తారు. శ్రీదుర్గాదేవి ఉగ్ర స్వరూపిణి కనుక ఈ దేవిని దుర్గా అష్టోత్తరాలు, శ్రీలలితా సహస్రనామాలతో పూజిస్తారు. ఎందుకంటే లలితా పరమశాంత రూపం కనుక. ఈ కార్యక్రమంలో తిరుమలగిరిసాగర్ మండలం వైస్ ఎంపిపి యడవల్లి దిలీప్‌రెడ్డి, మాజీ కోఆపరేటివ్ నాగెండ్ల కృష్ణారెడ్డి, శంకర్‌గౌడ్, స్వామి, తరుణ్‌రెడ్డి, వెంకటయ్య, చంటి, పవన్, శ్రావణ్, సైదిరెడ్డి, రమేష్‌చారి, గాలి నరేందర్‌రెడ్డి, ఇస్రం లింగస్వామి, అనుముల కోటేష్, శివానందరెడ్డి, మెయిన్‌పాషా, సందీప్, భక్తులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## బెతవోలు రామాలయంలో చోరీ

చిలుకూరు, అక్టోబర్ 21 ప్రభాతవార్త ;

మండలంలోని బెతవోలు గ్రామ రామాలయంలో చోరీ జరిగగిన సంఘటన శుక్రవారరం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గుర్తు తెలియని ముగ్గురు మహిళలుశుక్రవారం మద్యాహ్నం ఒంటి గంట సమయంలో గుడిలో తిరిగినట్లు తెలిపారు. శ్రీ రాముని మెడలో ఉన్న నాగపడడిక, గరిగహ్ర ంతుడు విగ్రహం 75 కేజీల ఇత్తడి చోరీ జరిగిందని మేనేజర్ మృత్యుంజయ శాస్త్రీ, కమిటీ చైర్మన్ వెంగిడి శ్రీనివాసర్‌రావులు తెలిపారు. ఘటనా స్థలానికి ఎస్ఐ శ్రీనావాస్ చేరుకోని సీసీ పుటేజ్ ద్వారా రాముని ఆభరణాలు దొంగిలించిన వారిని పట్టుకుంటామని తెలిపారు.

## ఆలేరు ముచ్చటగా మూడోసారి గులాబీదే గెలుపు

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలో శనివారం బీఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారాన్ని డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందుగా వంగపల్లి గ్రామంలోని దేవాలయాల్లో కొబ్బరికాయ కొట్టి ప్రచారాన్ని ప్రారంభించారు. తన స్వగ్రామమైన వంగపల్లిలో ప్రచారం చేస్తూ తెలంగాణ ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధి పనులు, తెలంగాణ ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ పనులు, తెలంగాణ ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ తమని మరోసారి ఆశీర్వదించి ఈ ఎలక్షన్‌లలో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని, మరోసారి నియోజకవర్గాన్ని ఇంకా అభివృద్ధి చేసే అవకాశం కల్పించాలని ప్రజలను కోరుతూ ప్రచారం కొనసాగించారు.

## బీఆర్ఎస్‌ను గెలిపిస్తే దేవరకొండ నియోజకవర్గం మరింత అభివృద్ధి...

-నియోజక వర్గంలో పని చేసిందెవరో గుర్తించండి
-ప్రతి కార్యకర్త మ్యానిఫెస్టోను గడపగడపకు తీసుకెళ్లాలి
-గ్యారెంటీ లేని స్కీంయులను ప్రజలు నమ్మరు
-60 ఏళ్లలో ఏం చేశారు ఓట్లు అడుతున్నారు
-బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే రమావత్ రవిందర్‌కుమార్

పెద్దఅడిశర్లపల్లి,అక్టోంబర్21,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత అన్ని వర్గాల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం సీఎం కేసీఆర్ పెదపీట చేశారని,బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ద్వారా దేవరకొండ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి చూసి ప్రజలు పట్టం కట్టాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి రమావత్ రవిందర్ కుమార్ అన్నారు,శనివారం నాడు గుడిపల్లి మండలంలోని కోదండపురం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర్లుస్వామి దేవాలయంలో ప్రత్యేకమైన పూజలు నిర్వ హించి మొదటిగా మండలంలోని కోదండపురం గ్రామంలో ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు,అనంతరం కోదండపురం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవిందర్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిన ఏకైన వ్యక్తి సీఎం కేసీఆర్ అని పేర్కొన్నారు,అలాంటి నాయకుడిని ప్రజలు మూడో సారి ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు,ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన మ్యానిఫెస్టో ప్రతిపక్షాలకు పాకిబ్బిందన్నారు ఆయన అన్నారు,కాంగ్రెస్ మోసపూరిత హామిలను ప్రజలు నమ్మవద్దు అని ఆయన అన్నారు,కాంగ్రెస్ హయంలో 60ఏళ్ల జరగని అభివృద్ధి ఐదేళ్లలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో జరిగిందని అన్నారు బీఆర్ఎస్ గెలుపు కోసం గ్రామస్థాయి నుంచి ప్రతి కార్యకర్త బీఆర్ఎస్ పార్టీ కోసం సైనికుల్లా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు,మరోసారి రాష్ట్రంలోను దేవరకొండ నియోజకవర్గంలోను బీఆర్ఎస్ పార్టీ జెండ ఎగరడం ఖాయం అని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెల్గూరి వల్లపురెడ్డి,ముత్యాల సర్వయ్య, టిపిఎస్‌రెడ్డి, వైస్ ఎంపీపీ అర్వపల్లి సరితనర్సింహ్మా,సర్పంచుల ఫోరం అధ్యక్షులు మునగాల అంజిరెడ్డి, కోదండపుర ం ఆలయ కమిటి చైర్మన్ ముచ్చర్ల ఏడు కొండల్ యాదవ్, బీఆర్ఎస్ రా ష్ట్ర నాయకులు భీల్యానాయక్, జిల్లా నాయకులు ముత్యంరావు, ముచ్చర్ల శ్రీకాంత్,పాల్వాయి రంగారెడ్డి, తేరా మణిపాల్‌రెడ్డి, బాస్కర్‌రెడ్డి, మండల సర్పంచులు, ఎంపిటీసీలు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సాగర్‌లో జైవీర్‌రెడ్డి గెలుపు ఖాయం

*నాగార్జునసాగర్, అక్టోబర్ 21, ప్రభాతవార్త:*



నాగార్జునసాగర్ నియోజకవర్గంలో గిరిజన పాదయాత్రలో అశేష ప్రజాభిమానం పొందిన కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరుజైవీర్‌రెడ్డి గెలుపు ఖాయమని నందికొండ మున్సిపాలిటీ పదో వార్డు కౌన్సిలర్ తిరుమలకొండ మోహన్ రావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు అన్నారు. నాగార్జునసాగర్ ఫైలాన్ కాలనీలో కాంగ్రెస్ నాయకులు ఒర్సు నరసింహ రావు, టి. వెంకటేశ్వర్లు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో శనివారం వారు మాట్లాడారు. నాగార్జునసాగర్ నియోజక వర్గానికి మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి చేసిన సేవలను ప్రజలు మరువలేరని, ఇటీవల కాంగ్రెస్ పార్టీలో భారీగా జరుగుతున్న చేరికలే దీనికి నిదర్శనమని అన్నారు. జానా చేసిన అభివృద్ధియే నియోజకవర్గంలో ఇప్పటికే కనపడుతుందని తండ్రిబాటలో నడిచే తనయుడు ఎమ్మెల్యే అభ్యర్థి జైవీర్‌రెడ్డి ప్రజలకు పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. అభివృద్ధి పనుల పేరుతో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రచార ఆర్భాటం చేసిందే తప్ప నియోజకవర్గంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని అన్నారు. రానున్న ఎన్నికల్లో జైవీర్‌రెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో దేరంగుల కృష్ణ, నారాయణ మల్లకాంతం, సీతయ్య, రాము మునిందర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆరు పథకాలను ప్రచారం చేస్తున్న కార్యకర్తలు

*నాగార్జునసాగర్, అక్టోబర్ 21, ప్రభాతవార్త:*



నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీలోని ఒకటవ వార్డులో శనివారం పార్టీ అమలు చేయనున్న ఆరు పథకాలపై గడప గడపకు ప్రచారం నిర్వ హించారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ నాయకులు రామకృష్ణారెడ్డి, ఉంగరాల శ్రీను, చిన్ని, బాలాజీ,జంగయ్య, సురేష్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ మండల అధ్యక్షులుగా కొత్త నాగరాజు

*గుర్రంపోడ్, అక్టోబర్ 21, ప్రభాతవార్త:*



నల్లగొండ జిల్లా గుర్రంపోడ్ మండల కాంగ్రెస్ ఓబిసి సెల్ మండల అధ్యక్షులుగా కొప్పోల్ గ్రామానికి చెందిన కొత్త నాగరాజు ఏకగ్రీవంగా ఎన్ని కయ్యారు. శనివారం మడల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సాగర్ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి ఆయనకి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కొత్త నాగరాజు మాట్లాడుతూ తన ఎన్నికకకు సహకరించిన పెద్దలు కుందూరు జానారెడ్డికి జైవీర్‌రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో జెడ్పిటిసి గాలి సరితరవికుమార్, కాంగ్రెస్ పారీన జిల్లా నాయకులు కంచర్ల వెంకటేశ్వర్‌రెడ్డి, కాటేపల్లి రాధాకృష్ణ పంతులు, చనమళ్ళ జగదీశ్వర్‌రెడ్డి,రంగినేని నర్సింహారావు, జాత సత్తయ్య, వడ్డెగోని యాదగిరి గౌడ్, సూదిని జగదీశ్వర్‌రెడ్డి, బల్గూరి నగేష్‌గౌడ్, చనమళ్ళ యాదవరెడినడ, మేడి వెంకన్న, కమతం జగదీశ్వర్‌రెడ్డి, నిమ్మల శ్రీనివాస్‌రెడ్డి, మామిడి పరశురాం, గద్దం దిలీప్‌రెడ్డి, అయితగోని వెంకటేశం, నీలం సైదులు తదితరులు పాల్గొన్నారు.

## చౌగోని నాగరాజు సేవలు చిరస్మరణీయం

### మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం

*కట్టంగూర్, అక్టోబర్ 21 ప్రభాతవార్త*



పోలీస్‌శాఖలో పనిచేస్తూ విధినిర్వహణలో అమరుడైన చౌగోని నాగరాజు సేవలు చిరస్మరణీయమని మాజీ ఎమ్మెల్యే,నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం పేర్కొన్నారు. శనివారం మండలంలోని అయిటిపాములలో అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా అయిటిపాముల గ్రామ పంచాయతీ పరిధిలోని రసూల్‌గూడెంనకు చెందిన అమర పోలీస్ చౌగోని నాగరాజు విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే వీరేశం పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాగరాజు సేవలను కొనియాడారు. ఈకార్య క్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, మాజీ జడ్పీటిసి, ఎంపిటిసి2 మాద యాదగిరి, మాజీ జడ్పీటిసి సుంకర బోయిన నర్సింహ, మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మాద లింగస్వామి, అయిటిపాముల ఉపసర్పంచి ముత్యాల లింగయ్య, ఆకుల కృష్ణ, సురేష్‌గౌడ్, నీలం శ్రీను, పొడిచేటి పాండు, నీలం వినోద్, నీలం సూర్యం, బోయపల్లి శివాజీ, కుక్కడపు యాదయ్య పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి దైద పరామర్శ

*కట్టంగూర్, అక్టోబర్ 21 ప్రభాతవార్త*



మండలంలోని పామన్‌గుండ్లకు చెందిన బండారు శోభన్‌బాబు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో శనివారం టిపిసిసి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ.పదివేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈసందర గంగా కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఆయనవెంట మాజీ సింగిల్‌విండో చైర్మన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, పామన్‌గుండ్ల కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కనుకుంట్ల వెంకటరెడ్డి, ఇస్మాయిల్‌పల్లి గ్రామ శాఖ అధ్య క్షుడు చెరుకు శంకర్, అలుగుబెల్లి భీమిరెడ్డి,శ్రవణ్ రంగయ్య, శంక రయ్య, యాదయ్య, చంద్రయ్య , లక్ష్మయ్య, బండారు శేఖర్, నర్సయ్య, లింగయ్య, యం.డి.యూసుఫ్, చనగాని రాజశేఖర్‌గౌడ్,పందిరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు న్యాయం జరగాలన్నదే లక్ష్యం

*కట్టంగూర్, అక్టోబర్ 21 ప్రభాతవార్త*



కాంగ్రెస్‌పార్టీ కోసం జెండా మోసిన ప్రతి కార్యకర్తకు న్యాయం జరగా లన్నదే తన లక్ష్యమని టిపిసిసి కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ అన్నారు. శనివారం ఆయన మండలంలోని పామన్‌గుండ్లలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కనుకుంట్ల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా దైద రవీందర్ మాట్లా డుతూ తాను 5 సంవత్సరాల నుండి పార్టీ కార్యక్రమాలు చేస్తూ నకిరేకల్ నియోజకవర్గంలో పార్టీని, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకున్నానని, అయిన కూడా తనకు కా ంగ్రెస్ పార్టీ అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఇకముందు కూడా ఏపదవి వచ్చినా రాకున్నా,నా తోడు ఎవరు లేకున్నా ఒక్కడిగానే ప్రజల మధ్యేఉండి, పార్టీకోసం పనిచేసినవారికి అండగా ఉంటూ కోమటిరెడ్డి వెంకటరెడ్డి నాయకత్వంలో నిచేస్తానని చెప్పారు. ఈకార్యక్రమంలో మాజీ సింగిల్‌విండోచైర్మన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, పామన్‌గుండ్ల కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కనుకుంట్ల వెంకటరెడ్డి,పందిరి సతీష్ పాల్గొన్నారు.




## వీరేశం సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరిక

*కట్టంగూర్, అక్టోబర్ 21 ప్రభాతవార్త*



మండలంలోని బొల్లేపల్లి గ్రామానికి చెందిన గౌడ సంఘం అధ్యక్షులు గాదగోని రామలింగయ్యగౌడ్, ఆనంద్‌లు శనివారం నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కా ంగ్రెస్‌పార్టీలో చేరారు.ఈసందర్భంగా వీరేశం వారికి కా ంగ్రెస్‌పార్టీ కండువాను కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వల్లపు శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## బీబీనగర్ ఎయిమ్స్‌లో నరేష్‌కు పోస్టింగ్

### చెరుకుపల్లి విద్యార్థికి దక్కిన అరుదైన గౌరవం

*డిండి, అక్టోబర్ 21 ప్రభాతవార్త*



డిండి మండలంలోని చెరుకుపల్లికి చెందిన చలమల్ల అంజయ్య కుమారుడైన చల్లమల్ల నరేష్ ఎయిమ్స్ ఢిల్లీ ఆధ్వర్యంలో నిర్వహించిన సెంట్రల్ గవర్నమెంట్ నర్సింగ్ ఆఫీసర్స్ రిక్రూట్‌మెంట్ కామన్ పరీక్షల్లో ప్రిలిమ్స్‌లో ఆల్‌ఇండియాలో 244వ ర్యాంకు, మెయిన్స్‌లో 461వ ర్యాంకును సాధించి అన్ రిజర్వ్ క్యాటగిరిలో ఎయిమ్స్ బీబీనగర్ యందు పోస్టింగ్‌ను సంపాదించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు నరేష్‌ను అభినందించారు.

## గుర్రంపోడు మండలంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

*గుర్రంపోడ్, అక్టోబర్ 21, ప్రభాతవార్త:*



మండల పరిధిలో గల బొల్లారం మునింఖాని గూడెం గ్రామాల నుండి టీఆర్ఎస్ పార్టీ నుండి 100 కుటుంబాలకు పైగా కాంగ్రెస్ పార్టీలోకి స్వచ్ఛందంగా చేరారు. నాగార్జునసాగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి సమక్షంలో మేక మల్లారెడ్డి,జక్కుల నగేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో జాయిన్ కావడం జరిగింది. పార్టీలో చేరిన వారు నల్లమాద రాంరెడ్డి, మేక మల్లారెడ్డి, జక్కుల నగేష్, నల్లమాద సత్తిరెడ్డి, నల్లమాద పుల్లారెడ్డి, నల్లమాద శ్రీనివాస్‌రెడ్డి, గొడ్డలి సత్యనారాయణ, గొడ్డటి రమేష్, జక్కుల సైదులు, రాజబోయిన శివ,కొత్తగొల్ల సైదులు, కొత్తగొల్ల రాములు, జక్కుల బాలకృష్ణ, నల్లమాద రాజేందర్‌రెడ్డి,నల్లమాద గోపాల్‌రెడ్డి, నల్లమల పెదరామిరెడ్డి, మేక శ్రీనివాస్‌రెడ్డి, మేక హర్షిత్‌రెడ్డి, గ్యార సాలయ్య, నల్లమద వెంకటరెడ్డి, చింతల శేఖర్, చింతల శివ, బొమ్మ కోటయ్య, గొడ్డటి హరికృష్ణ, అలుగుబెల్లి సైదిరెడ్డి, గుండాల అనిల్, గుండాల పరమేష్, శివ, గొడ్డటి నగేష్, టేకులపల్లి హరికృష్ణ, బొడ్డుపల్లి ముత్యాలు, గ్యార వెంకటయ్య, నేతల కృష్ణయ్య, టేకులపల్లి చిన్న యాదయ్య మొదలైనవారు పార్టీలో చేరారు.

# వేముల వీరేశం గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి - ఉషయ్య

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 20 ప్రభాతవార్త**

నకిరేకల్ శాసన సభ కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం గెలుపుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని నార్కట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య అన్నారు.శనివారం మండల కేంద్రంలో పార్టీ సీనియర్ నాయకులు ఐతరాజు యాదయ్య ఇంటివద్ద పట్టణ అధ్యక్షుడు జెరిపోతుల భరత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు పాశం శ్రీనివాస్ రెడ్డితో కలిసి పాల్గొని రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపు విషయంలో చేపట్టవలసిన కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు.బూత్ కమిటీల బాధ్యతలు, అత్యధిక మెజార్టీ సాధనలపై సమాలోచనలు చేయడం జరిగినది.కార్య క్రమంలో మాజీ జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య, మాజీ ఎంపిటిసి ఐతరాజు యాదయ్య, మాజీ సర్పంచ్ పుల్లెంల అచ్చాలు, యానాల రాంరెడ్డి, లింగాల రాములు, నట్టు సత్తయ్య, రాధారపు భిక్షపతి, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, వేముల సత్తయ్య, వేముల నరసింహ, బైరోజు వెంకటాచారి, దోసపాటి కోటేష్, ఇడు కుళ్ళ భిక్షమయ్య, మట్టిపల్లి శ్రీనివాస్, జెనిగె కనకయ్య, వేముల వెంకన్న, దోసపాటి ప్రసాద్, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు శ్రీపతి గణేష్, ఐతరాజు వెంకన్న, బద్దుల భిక్షం, నల్ల సతీష్, మేడబోయిన రాంబాబు, ఎట్టబోయిన మహేశ్, మేడబోయిన నాగరాజు, తెలుసూరి నరసింహ, పల్లె నరేందర్ రెడ్డి, దాదాసాహెబ్, ఎస్.కే.షరీఫ్, హైమద్, బోడ శంకర్, మట్ట పల్లి నాగరాజు, పెద్దింటి అనిల్ రెడ్డి, జిల్లా చిన్న, జటంగి శంకర్, తొంగరవెల్లి నాగరాజు, సూరబోయిన ప్రసాద్, సాయి, రెడ్డిపల్లి వెంకన్న, నరేష్, మాదాసు విజయ్, బింగి నాగభూషణ్, జెనిగె శివశంకర్, కల్లూరి నాగరాజు, దాసరి నరేందర్, ఎస్ కే.రఫీ, భరత్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

## మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం

**చిట్యాలరూరల్, అక్టోబర్ 21, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి జరుగుతుందని, సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలు అవుతాయని నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. చిట్యాల మండలంలోని నేరడ గ్రామంలో శనివారం ఆయన ప్రచారాన్ని నిర్వహించి ఇంటింటికి తిరిగి ఓట్లను అభ్యర్థించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకొస్తేనే సంక్షేమ పథకాలు పకడ బ్బందీగా అమలవుతాయన్నారు.బీఆర్ఎస్‌పార్టీకి ఈ ఎన్నికల్లో ఓటమి తప్పదని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఇన్నాళ్లు పనిచేసిన ప్రతినాయకుడు, కార్యకర్తకు మొదటి ప్రాధాన్యతను ఇస్తానని, రాబోయే రోజుల్లో తగిన అవకాశాలు కల్పిస్తానని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దుబ్బాక నరసింహ రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, గ్రామ సర్పంచ్ దుబ్బాక శోభ వెంకట్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీ నరసింహ, జడల చిన్న మల్లయ్య, దుబ్బాక అమరేందర్ రెడ్డి, దుబ్బాక రజనీకాంత్‌రెడ్డి, చిరగొని కృష్ణయ్య, జిట్టా భిక్షం పాల్గొన్నారు.



# వరికి పత్తికి బయోమెట్రిక్ విధానాన్ని ఎత్తివేయాలి

**కేతేపల్లి, అక్టోబర్ 21, ప్రభాతవార్త:**

వరికి పత్తికి బయోమెట్రిక్ విధానాన్ని ఎత్తివేయాలని టిపిసిసి కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ అలుగుబెల్లి మహేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. బయోమెట్రిక్ విధానం వేలిముద్ర ద్వారా రైతులు తమ వరిని గాని పత్తిని గాని విక్రయించాలంటే కౌలు రైతులకు చాలా ఇబ్బందికరంగా ఉన్నది. భూమి లేని రైతులు పొలాలను కౌలుకుతీసుకొని సాగు చేస్తుండగా కౌలు ఇచ్చిన రైతులు సుదూర ప్రాంతాల్లో ఉన్నందున రైతులు బయోమెట్రిక్ విధానం వలన ఇబ్బందులకు గురవుతున్నారు. ఒకవైపు పంట చేతికి వచ్చినందున బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండానికి తమ పంటలు ఎక్కడ తడుస్తాయని ఆందోళనకు గురవుతున్నారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా బయోమెట్రిక్ విధానాన్ని ఎత్తివేయాలని ప్రభుత్వ అధికారులు పునర్ పరిశీలించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేయవలసిందిగా రైతుల పక్షాన అధికారులను డిమాండ్ చేస్తున్నాం.

# పండుగలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

**చిట్యాల, అక్టోబర్ 21, ప్రభాతవార్త:**

దసరా పండుగను భక్తి శ్రద్ధలతో సుఖసంతోషాలతో ప్రశాంతంగా జరుపుకోవాలని మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకట్‌రెడ్డి అన్నారు.శనివారం మున్సిపల్ కార్యాలయంలో చిట్యాల పట్టణ ప్రముఖులు కులవృత్తుల వారితో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కూరల లింగస్వామి, కౌన్సిలర్లు కోనేటి కృష్ణ, రేముడల లింగస్వామి, వాసుదేవ శర్మ, వివిధ పార్టీ నాయకులు జిట్టా నగేష్, పొన్నం లక్ష్మయ్య, మెండె సైదులు, పాటి మాధవరెడ్డి, జడల చిన్న మల్లయ్య, సిలివేరు శేఖర్, గోధుమగడ్డ జలంధర్‌రెడ్డి, జంపాల వెంకన్న, జిట్టా చంద్రకాంత్, దాసరి నరసింహ, శేపూరి యాదయ్య తదితరులు ఉన్నారు.



# లలితా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో పార్వతీ అమ్మవారు

**నార్కట్‌పల్లి,అక్టోబర్ 21 ప్రభాతవార్త**



జిల్లాకే తలమానికంగా నిలుస్తున్న చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వత ఈజడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో భక్తుల కొంగుబంగారంగా విరా జిల్లుతూ సౌభాగ్యాన్ని , సంతానాన్ని అందించే అమ్మవారి దేవాలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు.ప్రతీ రోజు అమ్మవారు వివిధ అలంకారాలలో భక్తులకు దర్శనమిస్తూ వారి కోరికలను తీరుస్తున్నారు.ఉత్సవాలలో భాగంగా శనివారం అమ్మవారు లలితాత్రిపుర సుందరీ దేవి అలంకారంలో కొలువుదీరి భక్తులను కరు ణించారు. ఆలయ అర్చకులు అమ్మవారిని అందంగా అలంకరించి భక్తుల దర్శనార్థం సిద్ధం చేస్తున్నారు.నిత్యం భక్తులు అమ్మవారిని దరి ్శంచుకుని తమ మొక్కులు తీర్చుకుంటున్నారు.

# శస్త్రోక్తంగా మహాచండియాగం

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 20 ప్రభాతవార్త**

దేవీశరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఉత్తటూరు గ్రామంలో నెల వైయున్న శ్రీ కనదుర్గ అమ్మవారి సన్నిధిలో మహాచండి యాగం అర్చకులు ఉత్తరపల్లి నర్సింహాచార్యుల మరియు అర్చక బృందం ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు.కార్యక్రమంలో అర్చకులు మణి ంఠాచార్యులు, విక్రమాచార్యులు,గ్రామ ప్రజలు, భవాని మాలాధరులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






# బీఆర్ఎస్‌లో చేరిన చెరుకు సుధాకర్‌గౌడ్

**చిట్యాలరూరల్, అక్టోబరు 21, ప్రభాతవార్త**



చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు చెరుకు సుధాకర్‌గౌడ్ శనివారం హైదరాబాదులో తెలంగాణ భవన్లో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆయనకు గులాబీ కండువాను కప్పి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, రాష్ట్ర మంత్రులు హరీష్‌రావు, గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డిలు స్వాగతం పలికారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో టిఆర్ఎస్ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడుగా నకిరేకల్ నియోజకవర్గంలో ఎన్నో పోరాటాలను, ఉద్యమాలను ఆయన చేశారు. ఆయన చేసిన ఉద్యమాలకు సైతం అప్పటి ప్రభుత్వం ఆయనపై పిడియాక్ట్‌ను అమలు చేసింది. అయినప్పటికీ ఆయన మనోధైర్యాన్ని కోల్పోకుండా తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లారు. ఆయనను బీఆర్ఎస్ పార్టీలోకి తీసుకురావడంలో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చురుకుగా వ్యవహరించారు. ప్రస్తుతం చెరుకు సుధాకర్ బీఆర్ఎస్ పార్టీలో చేరడంతో నకిరేకల్ నియోజకవర్గంలో ఆ పార్టీకి మరింత బలం చేకూరినట్లుంది.



# బూటకపు మాటలా లేక ఆత్మగౌరవంతో బతికే మెనిఫెస్టో కావాలా

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 20 ప్రభాతవార్త**



కేవలం తిండి కోసం మాత్రమే బతికే మేనిఫెస్టో కావాలో లేక పది ప్రధాన హామీలతో రాష్ట్రంలో బహుజనులకు భరోసా కల్పించే దిశగా బిఎస్పీ స్టేట్ చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో విడుదల చేసిన మ్యానిఫెస్టో కావాలో ప్రజలే తేల్చుకోవాలని ఆ పార్టీ నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి మేడి ప్రియ దర్శిని అన్నారు.శనివారం నార్కట్‌పల్లి మండలం చిప్పలపల్లి , తిరుమల గిరి , జువ్విగూడెం , చిన్ననారాయణపురం, అవులోనిబావి గ్రామా లలో ఎన్నికల ప్రచారంలో భాగంగా గడపగడపకు తిరుగుతూ ఏనుగు గుర్తు కు ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఎస్పీ మ్యానిఫెస్టోలో అందరికీ విద్య, వైద్యం, యువతకు ఉద్యోగాలు, రైతు సంక్షేమం, పేదలకు భూమి హక్కు, చాకలి ఐలమ్మ మహిళా జ్యోతి పేరిట మహిళలకు వరాలు, ఇంటి హక్కు మొదలయిన వాటికి పెద్దపీట వేసిందని అన్నారు.ఈ సారి నకిరేకల్ నియోజకవర్గంలో బిఎస్పీ జెండా ఎగరడం ఖాయమని అన్నారు.కార్యక్రమంలో బిఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు గద్దపాటి రమేష్, చిట్యాల మండల అధ్యక్షుడు జోగు శేఖర్, మహేష్, యోగి, ఉదయ్, మల్లేష్, వినయ్, మల్లికార్జున, బిఎస్పి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ పాఠం... సంస్కృతి, సంప్రదాయాల తోరణం


### తెలుగు పాఠ్యపుస్తకాల్లో పండగ విశిష్టతపై విద్యార్థులకు బోధన

*చిట్యాలరూరల్, అక్టోబర్ 20, ప్రభాతవార్త*

తెలంగాణ పేరు చెప్పగానే గుర్తుకువచ్చే పండుగ బతుకమ్మ. ప్రపంచంలోనే అరుదైన పూల జాతర... బతుకమ్మ సందడి ప్రారంభమైంది.తెలంగాణ పండుగగా గుర్తింపు పొందిన ఈ పండగకు ఎంతో ప్రాముఖ్యత ఉంది.. పూర్తిగా ప్రకృతిని ఆరాధిస్తూ సంప్రదాయ బద్ధంగా ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి మొదలుకొని తొమ్మిది రోజుల పాటు తెలంగాణలోనే నిర్వహించే పండగ ఇది... చిన్నా.. పెద్దా తేడా లేకుండా సందడి చేసే పండగ. ప్రపంచంలోనే పెద్ద పండగగా గుర్తింపు పొందింది. విద్యార్థి దశ నుంచే పండగ విశిష్టత, సంస్కృతి, సంప్రదాయాన్ని తెలియజేసేలా వివిధ పాఠ్యాంశాల్లో వీటిని ఎంతో చక్కగా వివరించారు.బతుకమ్మ పండుగ విశిష్టత చక్కగా వివరించి ఏడోతరగతి ఉపవాచకం'మన పండగలు' పాఠంలో పండుగ విశిష్టతను ఎంతో చక్కగా వివరించారు. పూర్వం చోళరాజు ధర్మాంగదుడు దక్షిణ భారతదేశాన్ని పాలించేవారు. ఆయనకు నూరుగురు కుమారులు. యుద్ధంలో వీరంతా చనిపోయారు. అప్పటి నుంచి చాలా ఏళ్ల వరకు సంతానం కలుగలేదు. ఎన్నో పూజలు చేయడంతో ఆయన భార్య దైవ స్వరూపమైన లక్ష్మీదేవి అనుగ్రహముతో ఆడపిల్లకు జన్మనిచ్చింది. ఆ పాప ఎన్నో ప్రమాదాల నుంచి బయటపడింది. దీనితో తమ కూతురికి 'బతుకమ్మ' అని పేరు పెట్టారు. ఆ అమ్మాయే బతుకమ్మగా పూజలందుకుంటుంది. అప్పటి నుంచి తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మను పండుగను మహిళలు భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారని పాఠంలో వివరించారు. బతుకమ్మ పాటల్లో దాగి ఉన్న పరమార్థం బతుకమ్మ... బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో.. అంటూ మహిళలు పాటలు పాడుతూ బతుకమ్మ ఆడతారు. ప్రతీ పాటలోనూ గౌరమ్మనే ఆరాధిస్తూ పాడటం పాటలో పరమార్థంగా చెబుతారు. ఒక్కేసి పువ్వేసి చందమామా.. ఒక్క జామాయే చందమామా... ఇలా ఏపాట పాడినా పరమార్థం ఒక్కటే.. ముఖ్యంగా పాటల్లో ఇలా ఆడబిడ్డల జీవితాలు, వారు పడే కష్టాలు, ఎదుర్కొనే సమస్యలను





ఎనిమిదో తరగతి తెలుగు పుస్తకంలో జానపద గేయాలు పాఠంలో వివరించారు. తెలంగాణ ఉద్యమంలో బతుకమ్మ పాటలు ఆటలేని సమావేశం లేదంట అతిశయోక్తి కాదు బతుకమ్మ ఆటపాటలతో ఉద్యమం ఒక పోరాటమైంది. ఇందులో స్త్రీలను భాగస్వామ్యం చేసిందో వివరించారు.పర్యావరణాన్ని కాపాడుతుంది ప్రకృతితో ముడిపడిన పండుగ. పూలనే దేవుడిగా కొలవడం, కష్టాలనే పాటలుగా పాడుకోవడం తెలంగాణలో మాత్రమే ఉంది. మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఈ పండుగకు తెలంగాణలో ఎక్కడ గుడి కనిపించదు. ఎవరికి బతకమ్మ అనే పేరు పెట్టుకోరు. బతుకమ్మను పేర్చడానికి వాడే ఆకులు, పూలలో ఔషధ గుణాలు కలిగి ఉంటాయి. వీటిని చెరువులో కలపడం వల్ల ఆ నీరు శుద్ధి జరుగుతుందని వర్ణించారు.తొమ్మిది రోజులు... తీరొక్క బతుకమ్మ తొమ్మిది రోజులపాటు ఏయే పేర్లతో బతుకమ్మ పండుగను జరుపుకుంటారు. మొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మ, రెండో రోజు అటుకుల బతుకమ్మ, మూడో రోజు ముద్దపప్పు బతుకమ్మ, నాలుగో రోజు నానబియ్యం, ఐదో రోజు అట్లబతుకమ్మ, ఆరో రోజు అలకల బతుకమ్మ, ఏడో రోజు వేపకాయల బతుకమ్మ, ఎనిమిదో రోజు వెన్నముద్దల బతుకమ్మ, తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మ జరుపుకుంటారు. ఇందులో చివరి రోజు జరుపుకునే సద్దుల బతుకమ్మను ప్రత్యేకంగా పేర్కొన్నారు. వీధుల్లోని కూడళ్లలో మహిళలు బతుకమ్మలను పెట్టి పద్ధతి ప్రకారంగా చప్పట్లు కొడుతూ చుట్టూ తిరుగుతూ లయబద్ధంగా పాడి ఆడుతుంటే చిన్నారులు మధ్యలో కూర్చుంటారు.



బతుకమ్మ ఆడిన తర్వాత బతుకమ్మలను నెత్తిపై పెట్టుకొని డప్పుచప్పుళ్లతో ఊరేగింపుగా వెళ్లి దగ్గరలోని చెరువులు, కాల్వలు, వాగుల్లో నిమజ్జనం చేస్తారు. అక్కడ తమ వెంట తెచ్చుకున్న ప్రసాదాలు మల్లిద ముద్దలు వంటి పిండి పదార్థాలను వాయనంగా ఇచ్చుకుంటూ తమ అనుబంధాన్ని ఎలా పంచుకుంటారో ఈ పాఠంలో వివరించారు.

### మన సంప్రదాయాలను ముందు తరాలకు అందించడం కోసమే:

**డాక్టర్ సాగర్ల సత్తయ్య,ఎనిమిదవ తరగతి పాఠ్యపుస్తక రచయిత**

ప్రపంచంలో పూలను పూజించే సంప్రదాయం కేవలం తెలంగాణలో మాత్రమే కనిపిస్తుంది. ప్రకృతిని పరిరక్షించుకోవాలి. ప్రకృతితోనే మానవ జీవితం ముడిపడి ఉందనే సందేశాన్ని బతుకమ్మ పండుగ మనకు ఇస్తుంది. బతుకమ్మ పండుగ ద్వారా పిల్లల్లో సాంస్కృతిక విలువలను పెంపొందించవచ్చు. పర్యావరణ స్పృహను కల్పించవచ్చు. మానవ సంబంధాలను నిలుపుకోవాల్సిన అవసరాన్ని తెలియజేయవచ్చు. బతుకమ్మ పాటల ద్వారా గొప్ప సాహిత్య విలువలను అందించవచ్చు. అందుకే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన తెలుగు పుస్తకాల్లో మన సంస్కృతికి పెద్దపీట వేసింది. ఇది ఆహ్వానించదగ్గ పరిణామం.

# అభ్యర్థుల ఎన్నికల వ్యయ ఖర్చులు ఖచ్చితంగా నమోదు చేయాలి

### -జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆర్వి కర్ణన్

*ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ:*

శాసనసభ నియోజకవర్గ ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థుల ఖర్చుల వివరాలను నామినేషన్ వేసిన నుండి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల వ్యయ పరిశీలన బృందాలు ఖచ్చితంగా నమోదు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆర్వి కర్ణన్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సహాయ వ్యయ పర్యవేక్షకులు, అకౌంటింగ్ టీం, ఏఎస్‌టి, వివిటి సభ్యులతో సమావేశం నిర్వహించి వారి విధులపై శిక్షణ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ కోసం భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఫ్లయింగ్ సా ్క్వడ్, స్టాటిక్ సర్వేలైన్స్ టీం, వీడియో పరిశీలన టీం, అకౌంటింగ్ టీంలను నియమించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని నల్లగొండ, మిర్యాలగూడ, దేవరకొండ, మునుగోడు, నాగార్జునసాగర్, నకిరేకల్ శాసనసభ నియోజకవర్గాలకు జరగనున్న ఎన్నికలలో పోటీ చేయు రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ఆమోద, ఆమోద యోగ్యం కాని ఖర్చుల వివరాలను సహాయ వ్యయ పరిశీలకులు, అకౌంటింగ్ టీం, ఏఎస్‌టి, వివిటీలు నమోదు చేయాలన్నారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ద్వారా నిర్వహించు ర్యాలీలు, బహిరంగ సభలు, సమావేశాలు, రోడ్‌షోలు అన్నింటిని వీడియో సర్వేలైన్స్ టీం సభ్యులు రికార్డింగ్ చేసి వీడియో పరిశీలన సభ్యుల ద్వారా సదరు వీడియో పరిశీలించి వివరాలను అకౌంటింగ్ టీం సభ్యులకు అందించడం జరుగుతుందని, అకౌంటింగ్ టీం సభ్యుల వివరాలను షాడో అబ్జర్వేషన్ రిజిస్టర్‌లో నమోదు చేయాలని తెలిపారు. అనంతరం పూర్తి వివరాలను



రిటర్నింగ్ అధికారులకు సమర్పించాలన్నారు. ర్యాలీలు, సమావేశాల ద్వారా నిర్వహించిన పార్టీ, ప్రచార ఖర్చులు నిర్ణయించిన రేట్ల ప్రకారం నమోదు చేయాలన్నారు. పోటీచేయు అభ్యర్థులు తమ ప్రచార వ్యయ ఖర్చుల, వ్యయ అకౌంటులు, రిజిష్టర్లు సక్రమంగా నిర్వహించాలన్నారు. వ్యయ పరిశీలకులు అభ్యర్థుల ఖర్చులను నామినేషన్ వేసిన తరువాత ఎన్నికల సందర్భంగా, ఎన్నికల అనంతరం పరిశీలన చేయనున్నారని, పరిశీలనకు మధ్య మూడు రోజుల వ్యవధి ఉండాలన్నారు. అనుమతి తీసుకున్న వాహనాలు కంటే ఎక్కువ ఉపయోగించి ఖర్చులు నమోదు చేసి అనుమతి రద్దు చేయాలన్నారు. ఒకరు అనుమతి తీసుకున్న వాహనం వేరే అభ్యర్థి ఉపయోగించరాదని, ఆ అభ్యర్థి వ్యయంలో ఖర్చు నమోదు చేసి అనుమతులు రద్దు చేయాలని అన్నారు. కరపత్రాలు, పోస్టర్లు, ఫ్లెక్సీలు ముద్రించినపుడు ప్రింటర్, ప్రచురణకర్తలు ఎన్నికల ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం నిబంధనలు పాటించాలన్నారు. ఎలక్ట్రానిక్, సోషల్‌మీడియాలో ఎన్నికలలో ప్రకటనలు జిల్లా మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ సర్టిఫికేషన్ చేయనున్నట్లు, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రకటనలు డిఏవిపి/డిఐపిఆర్ రేట్ల ప్రకారం ఎన్నికల వ్యయం



నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. ఓటర్లను ప్రలోభపర్చేలా డబ్బు, మద్యం పంపిణీ పైన ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, ఎస్‌ఎస్‌టిలు తనిఖీలు నిర్వహించాలన్నారు. అదేవిధంగా ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు ఉచితంగా అందజేసే కానుకలు అనగా చీరలు, కుట్టుమిషన్లు వంటివి పంపిణీ చేయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వ్యయ పరిశీలన కమిటీ నోడల్ అధికారి, జిల్లా సహకార అధికారి, సహాయ వ్యయ అధికారులతో సమన్వయం చేసుకోవాలని, సహాయ వ్యయ పరిశీలన అధికారులు రిటర్నింగ్ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. అనుమానాస్పద బ్యాంక్ లావాదేవీలు 10లక్షల కంటే మించి నగదు జమ, ఉపసంహరణ, ఆన్‌లైన్ ద్వారా మల్టిపుల్ లావాదేవిలపై పర్యవేక్షణ చేయాలన్నారు. ఇన్‌కంటాక్స్, వాణిజ్య పన్నుల శాఖ, వ్యయ పరిశీలన శాఖలు ఎన్నికల వ్యయం నమోదులో సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్‌పాటిల్, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, జిల్లా వ్యయ పర్యవేక్షణ కమిటీ నోడల్ అధికారి ఆర్.కిరణ్‌కుమార్, జడ్పీసిఈఓ ప్రేమ్ కరణ్‌రెడ్డి, మాస్టర్ ట్రైనర్ తరాల పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఐకాన్ ఆసుపత్రిలో డబుల్ ధమాకా క్రికెట్ బాల్ సైజ్ గడ్డలను మెదడు నుండి తొలగింపు

<u>నల్లగొండ : ప్రభాతవార్త</u>

చారిత్రాత్మక వైద్య మైలురాయిల్లో నల్గొండ జిల్లాలో మొట్టమొదటిసారిగా రెండు క్లిష్టమైన బ్రెయిన్ ట్యూమర్ శస్త్ర చికిత్సలు మైక్రోస్కోపిక్ పద్ధతిలో ఒకేరోజు విజయవంతంగా ఐకాన్ ఆసుపత్రిలో నిర్వహించినట్లు డాక్టర్ కోడ్ శశాంక, డాక్టర్ రాజేష్ అలుగోలు నేతృత్వంలోని శస్త్ర చికిత్స బృందం ఈ క్లిష్టమైన సర్జరీలను ఖచ్చితత్వంతో నైపుణ్యంతో పూర్తి చేసినట్లు తెలిపారు. శనివారం పట్టణంలోని ఐకాన్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ మొదటి శస్త్ర చికిత్సలో గడ్డి కొండారం గ్రామానికి చెందిన ఏ.శేఖర్‌కు మెదడు మధ్య భాగంలో క్రిటికల్ బాల్ సైజ్ కణితిని మెదడుకు చీల్చుకోని వెళ్లి రోగి భద్రత నిర్ధారిస్తూ జాగ్రత్తగా తొలగించడం జరిగిందని పేర్కొన్నారు. అదేవిధంగా పుల్లెంల గ్రామానికి చెందిన సంధ్యకు ఎడమవైపు మెదడు భాగంలో ఉన్న పెద్ద కణితిని తొలగించినట్లు తెలిపారు. ఈ రెండు శస్త్ర చికిత్సలు అధునాతన మైక్రోస్కోప్ శస్త్ర చికిత్సలు ఒకేరోజు విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. అరగంటలోనే రోగులు ఇద్దరు కూర్చోని మాట్లాడారని చెప్పారు. ఇలాంటి శస్త్ర



చికిత్సలు ఇప్పటివరకు హైదరాబాద్ లాంటి మహానగరాల నుండి అందుబాటులో ఉండేవని నేడు మన నల్గొండ జిల్లాలో కూడా ఐకాన్ హాస్పటల్‌లో తక్కువ ఖర్చుతో అధునాతనమైన వైద్య సౌకర్యం అందిస్తున్నట్లు తెలిపారు.

## వైభవంగా విష్ణు సహస్రనామ పారాయణములు

<u>మేళ్ళచెరువు అక్టోబర్ 21 ప్రభాతవార్త</u>

స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామివారి ఆలయంలో దసరా శరన్నవరాత్రుల ఉత్సవాల కార్యక్రమాల్లో భాగంగా శనివారం విష్ణుసహస్ర నామపారాయణములు,పంచామృత అభిషేకములు, సహ స్రనామ అర్చనలు, హారతులు, భజనలు, గుడిసేవలు అత యంత వైభవంగా జరిగాయి. స్థానిక శ్రీదుర్గాదేవి అమ్మవారిఆలయంలో శ్రీఇష్టకామేశ్వరి సమేత స్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో సామూహిక కుంకుమార్చనలు, హోమములు, నిత్యపూర్ణాహుతి, హారతులు, భజనలు, విశేష అర్చనలు, పూజలు ఘనంగా జరిగాయి. అని ౖ గ్రామాల్లో శరన్నవరాత్రుల ఉత్సవములు, బతుకమ్మ ఉత్సవాలు కన్నుల పం డువగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, భానుకిరణ్‌శర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, ప్రసాదాచార్యులు, మోహా న కృష్ణమాచార్యులు, సురేంద్రశర్మ, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి

### మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

<u>నేరేడుగుమ్మ 21 ప్రభాతవార్త</u>



కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త గ్రామస్థాయి నుంచి సైనికుడిలా పనిచేయాలని దేవరకొండ మాజీ శాసన సభ్యులు బాలునాయక్ పిలుపునిచ్చారు. శనివారం నాడు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ త్వరలోనే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఇతర పార్టీలు చేసే తప్పుడు ప్రచారాన్ని ప్రజలు ఎవరు నమ్మవద్దని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అప్పుల పాలైందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసిందని డబుల్ బెడ్ రూం అంటూ ప్రజలను మోసం చేసిందని దళితులకు మూడెకరాల భూమి పేరుతో దళితులను మోసం చేసిందని అన్నారు. గిరిజన బంధు పేరుతో గిరిజనులను మోసం చేసిందని అన్నారు. కాంగ్రెస్ మెనిఫెస్టో ను బిఆర్ఎస్ పార్టీ కాపీ కొట్టిందని ఎన్నికల వేళ ప్రజలను మూడోసారి మోసం చేయాలని బిఆర్ఎస్ ప్రభుత్వం చూస్తుందని ప్రజలు ఎవరు బిఆర్ఎస్ పార్టీని నమ్మవద్దని అన్నారు. త్వరలోనే ఇందిరమ్మ రాజ్యం వస్తుందని అన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ రుణాన్ని ఈసారి తెలంగాణ ప్రజలు ఓటుతో తీర్చుకోవాలని వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారని అన్నారు. దేవరకొండ ఖిల్లాపై కాంగ్రెస్ జెండా ఎగురుతుందని ప్రజలందరు ఎవరి మాటలు నమ్మవద్దని త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వంలో రాహుల్ గాంధీ నాయకత్వంలో తెలంగాణ ప్రజలందరికి న్యాయం జరుగుతుందని అన్నారు.

## అమరులైన పోలీసుల త్యాగాలు మరువలేనివి

: <u>పెద్దవూర, అక్టోబర్ 21 ప్రభాతవార్త:</u>

అమరులైన పోలీసుల త్యాగాలు మరువలేనివని పెద్దవూర ఎస్ఐ అజ్మీరా రమేష్ అన్నారు. శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో పోలీస్ అమరవీరులకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో శా ంతి భద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసి అమరులైన పోలీసులను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలన్నారు. వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్, ఎఎస్ఐ వెంకట్‌రెడ్డి, ఆనందయోగి, సిబ్బంది కిషన్, కోటయ్య, రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.




## గడప గడపకు వెళ్లండి బిఆర్ఎస్‌కు ఓటు అడగండి

<u>గరిడేపల్లి అక్టోబర్ 21 ప్రభాతవార్త</u>

నాయకులు, కార్యకర్తలు గడప గడపకు వెళ్లి సంక్షేమాన్ని చాటిచెప్పాలని బిఆర్ఎస్‌కు ఓటు అడగాలని హుజుర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మండల కేంద్రమైన గరిడేపల్లిలో శనివారం జరిగిన బిఆర్ఎస్ బూత్ కమిటిల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సంక్షేమం కొనసాగలంటే ప్రజలంతా మరోసారి బిఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. నాయకులు, కార్యకర్తలు ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండ 40రోజులు కష్టపడితే 5సంవత్సరాలు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా పనిచేయాలని గెలుపుకోసం ప్రతి ఓటరును కలవాలని కోరారు. బిఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రజలకు అర్థం అయ్యేలా వివరించాలని కోరారు. ప్రతి కుటుంబానికి సన్నబియ్యం, రేషన్‌కార్డు ఉన్న కుటుంబంలో ఎవరైన చనిపోతే రైతుభీమా లాగా కెసిఆర్ భీమా పథకం కింద 5లక్షలు అందించడం జరుగుతుందనే విషయాన్ని ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. రైతుబంధు, రైతుభీమా, కళ్యాణలక్ష్మి లాంటి పథకాలు, వృద్దులకు పించన్లు అందించిన ఘనత బిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు.ప్రజలు ఆలోచించి ఈ ఎన్నికల్లో ఓటు వేయాలని ఎవరో వచ్చి ఏదో అడిగారని కాకుండ నమ్మకంగా పనిచేసే పార్టీకి, నిరతంతం ప్రజల మధ్య ఉండే నాయకునికి ఓటు వేయాలని కోరారు. ఎన్నికలు వచ్చినప్పుడు వచ్చే ఉత్తమ్ కావాలో, కార్య కర్తలను కడుపులో పెట ్టకుని చూసుకునే సైదిరెడ్డి కావాలో నిర్ణ యించుకోవాలన్నారు. 20సంవత్సరాలు ఎమ్మెల్యేగా, మంత్రిగా, ఎంపిగా చేసిన ఉత్తమ్ నియోజకవర్గంలో ఒక మారుమూల గ్రామానికి



డ్రైవర్ లేకుండ ఒంటరిగా దారి గుర్తుపట్టి రమ్మని ఆయన సవాల్ విసిరారు. ఉత్తమ్ ఏపార్టీలో ఉంటారో ఆయనకే తెలియదని ఇటీవల బిఆర్ఎస్‌లోకి వస్తున్నట్లు జరిగిన ప్రచారం అందరికి తెలిసిందేనన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలవక ముందు ఎమ్మెల్యేను కలవాలంటే ఒక బ్రోకర్‌ను వెంటబెట్టుకుని కలవాల్సి వచ్చేదన్నారు. నేను ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం ఆసంప్రదాయానికి ముగింపు పలికి అందరికి అందుబాటులో ఉండే ప్రయత్నం చేశానని తెలిపారుగత 20 సంవత్సరాలుగా చేయని అభివృద్ధిని నాలుగు సంవత్సరాలలో నేను చేసి చూపించానని, ఏకార్యకర్త ఆపదలో ఉన్నా, అర్ధరాత్రి ఫోన్ చేసినా స్పందించి వారి సమస్యలను పరిష్కరించానని తెలిపారు. రాబోయే 40రోజులు ఎంతో కీలకమని, ప్రతి కార్యకర్తపై బాధ్యత ఉంచుతున్నాని ప్రతి ఒక్కరు ఈ 40 రోజులు కష్టపడి పనిచేసి బిఆర్ఎస్ గెలుపుకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో బిఆర ఎస్ పార్టీ మండల ఎన్నికల ఇన్‌చార్జి నేరేడుచర్ల వైస్ ఎంపిపి తాళ్లూరి లక్ష్మినారాయణ, మండల పార్టీ అధ్యక్షులు కృష్ణానాయక్, ఎంపిపి పెండెం సుజాతశ్రీనివాస్‌గౌడ్, వైస్ ఎంపిపి గుత్తికొండ ప్రమీలరమణారెడ్డి, మాజి మార్కెట్ కమిటి ఛైర్మన్ కడియం వెంకటరెడ్డి, మాజి జడ్‌పిటిసి పెండెం శ్రీనివాస్‌గౌడ్, పార్టీ ప్రధాన కార్యదర్శి వక్కవంతుల పార్ధసారధి, మార్కెట్ కమిటి డైరక్టర్లు పెండెంవీరయ్యగౌడ్, అంజి, దస్తగిరి, పిఏసిఎస్ ఛైర్మన్లు వీరంరెడ్డి శంభిరెడ్డి, ముప్పారపు రామయ్య, రైతు సమన్వయ కమిటి అధ్యక్షులు శ్రీహరి, మండల యూత్ అధ్యక్షులు నాగేశ్వరరావు, వివిధ గ్రామాల పార్టీల అధ్యక్షులు, కార్యదర్శులు, పలువురు స ర్పంచుల, ఎంపిటిసిలు, నాయకులు, కా ర్యకర్తలు, బూత్ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాలు భావితరాలకు మార్గదర్శకం

### -మిర్యాలగూడ డిఎస్‌పి వెంకటగిరి

<u>మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 21 ప్రభాతవార్త</u>



ప్రజలకు సేవ చేసే పోలీస్ అమరుల త్యాగం మరవలేనిదని మిర్యాలగూ డిఎస్‌పి కె.వెంకటగిరి అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం పట్టణంలోని రాజీవ్‌చౌక్ వద్ద డిఎస్‌పి అధ్వర్యంలో అమరవీరులైన పోలీసులకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ శాంతిభద్రతలను కాపాడేందుకు, ప్రజలను రక్షించేందుకు తమ విధి నిర్వహణలో ఎందరో పోలీసులు తమ ప్రాణాలను అర్పించారన్నారు. దోపిడి దొంగలు, తీవ్రవాదులు, అసాంఘీకశక్తుల చేతుల్లో సంఘనటలు అనేకం ఉన్నాయన్నారు. ఏ ఉద్యోగంలో నైనా రాత్రి అయ్యే సరికి ఇంటికి చేరి కుటుంబ సభ్యులతో అనందంగా గడుపుతారని, కానీ 24గంటలు ప్రజారక్షణ తమ విధిగా ఎక్కడ ఏ ప్రమాదం జరిగినా, అల్లర్లు, అఘాయిత్యాలు జరిగిన రేయిపగలు తేడా లేకుండా మరు క్షణమే అక్కడికి చేరుకొని శాంతిభద్రత పరిరక్షణతమ కర్తవ్యం అంటూ దూసుకపోయే వాళ్ల పోలీసులన్నారు. పోలీస్ అమరవీరుల కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. పోలీస్ అమరవీరుల కుటుంబాలకు పోలీస్‌శాఖ అండదండగా ఉంటుందన్నారు. పోలీస్ అమరవీరుల త్యాగాలు, భావితరాలకు మార్గదర్శకరమన్నారు. ఈ కార్యక్రమంలో సిఐలు రాఘువేందర్, నర్సింహ్మారావు, ముత్తినేని సత్యనారాయణ, ఎస్ఐలు కృష్ణయ్య, శ్రీనునాయక్, నర్సింహులు, శివతేజ, రాంబాబు, ట్రాఫిక్ ఎస్ఐ బండి మోహన్‌బాబుయాదవ్, ఎఎస్ఐ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాల కల్పనలో బిఅర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం

*మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 21 ప్రభాతవార్త*

ఉద్యోగాల కల్పనలో బిఅర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎన్ఎస్యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు హరిప్రసాద్ అరోపించారు. శనివారం దామరచర్లలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ మండల కేంద్రంలో కస్తూర్బా పాఠశాలలో అదనపు గదులు పూర్తి చేయడంలో అధికారులు విఫలమయ్యారన్నారు. మోడల్స్కూల్కు వెళ్లే దారిలో కంకరమిల్లు నిర్మించడంతో దూమ్ముదూళి పడి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. టిఅర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 40 రకాల పరీక్షలు నిర్వహించి ఇప్పటి వరకు ఒక దాని ఫలితాలు కూడా వెల్లడించకపోవడం శోచనీయమన్నారు. గ్రూప్-1 పరీక్ష రాసిన ప్రవళిక అత్మహత్యకు పాల్పడితే దానిని కూడా పక్కదారి పట్టించారన్నారు. ఈ



కార్యక్రమంలో నల్లగొండ జిల్లా ఇంచార్జి నాగునాయక్, కేతావత్ దినేష్, హన్మయ్య, శివచరణ్, సర్థార్, అనంద్, పవన్, కిరణ్ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

*త్రిపురారం,21అక్టోబర్,ప్రభాతవార్త:*



మండలంలోని అల్వాల్ పాడు గ్రామానికి చెందిన ఇస్లావత్ వస్రాం శనివారం అనారోగ్యంతో మృతి చెందడంతో ఎమ్మెల్యే నోముల భగత్కుమార్ ,ట్రైకార్ చైర్మన్, నాగార్జున సాగర్ ఎన్నికల ఇన్చార్జ ఇస్లావత్ రాంచందర్ నాయక్తో కలిసి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారి వెంట ఏఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నరేందర్, సర్పంచులు చెవుల రామయ్య, కలగాని శ్రవణ్,ఉప సర్పంచ్ రామావత్ సేవ, నాయకులు చిన్నమట్టయ్య, గుండ్లపల్లి వెంకట్రెడ్డి, గుడిపాటి వెంకన్న, చంద్రయ్య,తదితరులు ఉన్నారు.

## మాడ్గులపల్లి బిఆర్ఎస్ పార్టీకి షాక్

*మాడ్గులపల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త:*



మాడ్గులపల్లి మండల కేంద్రంలోని మర్రిగూడెంకు చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కట్టా సిద్ధార్థరెడ్డి బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి మాడ్గులపల్లి జడ్పీటిసి పుల్లెంల సైదులు ఆధ్వర్యంలో శనివారం మాజీమంత్రి భువనగిరి పార్లమెంట్ సభ్యుడు కోమటిరెడ్డి వెంకట్రెడ్డి మాట్లాడుతూ అరవై ఏళ్ల తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కలను సాకారం చేసిన తెలంగాణ తల్లి సోనియా గాంధీని మోసం చేసి తన మాటలగారడీతో మభ్యపెట్టి సబ్బండ వర్గాల సంక్షేమం అభివృద్ధికి అడ్డుకట్ట వేసిన చరిత్రహీనుడు కెసిఆర్ అని ఆరోపించారు. కార్యకర్తలు కష్టపడి పనిచేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకరావాలని, తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మరాజ్యం తీసుకుని వస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎరుకుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి బిఎల్ఆర్ ఆపన్నహస్తం

*వేములపల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త:*

మండలంలోని ఆమనగల్లు గ్రామానికి చెందిన ఇజెపి నాయకులు ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న బిఎల్ఆర్ నిరుపేద కుటుంబానికి చెందిన చెవుల వెంకటయ్య పెద్దకర్మకు అవసరమైన నిత్యావసర సరకులు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా



పలువురూ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా కష్టాల్లో ప్రతి ఒక్కరికి నేనున్నానని బిఎల్ఆర్ సేవా కార్యక్రమాలు చేయడం హర్షనీయమన్నారు. చెవుల వెంకటయ్య అందరితో కలిసిమెలిసి ఆప్యాయంగా పలకరించేవాడని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## కనకదుర్గ అలయంలో బిఎల్అర్ ప్రత్యేక పూజలు

*మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 21 ప్రభాతవార్త*



మిర్యాలగూడ మండలం యాద్గార్పల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో దేవినవరాత్రులు ఘనంగా నిర్వహించారు.. కనకదుర్గగుడిలో జరిగే ఉత్సవాల్లో భాగంగా శనివారం అమ్మవారు చాముండేశ్వరిరూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అలయానికి అతిధిగా మిర్యాలగూడ మున్సిపల్ ఫ్లోర్లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్), అలయ నిర్మాణ కర్త బంటు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గాయం ఉపేందర్రెడ్డి, మహేందర్రెడ్డి, బాలాజీ, శ్రీనివాస్రెడ్డి, వెంకట్రెడ్డిలు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బిఎల్అర్ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాస్రెడ్డి, నాగిరెడ్డి వెంకట్రెడ్డి,అప్పనబోయిన వెంకటయ్య, చెరుకూరి కోటేశ్వర్రావు, అశోక్రెడ్డి, శేఖర్రెడ్డి, సైదులు, అంజనేయులు , భాస్కర్, శీలం దయకార్, నరేష్, భాస్కర్, బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

## అమరుల త్యాగాలు మరువలేనివి

*త్రిపురారం,21అక్టోబర్,ప్రభాతవార్త:*



సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ప్రజల శాంతి యుత జీవనానికి పాటు పడుతూ విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు మరువలేనివని ఎస్ఐ కైకూరి వీరశేఖర్ అన్నారు.పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా శనివారం అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం చేపట్టాలి

*త్రిపురారం,21అక్టోబర్,ప్రభాతవార్త:*

పేదల సంక్షేమం, అభివృద్ధి కొరకు బిజెపి నాయకత్వంలోని నరేంద్రమోడి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం చేపట్టాలని బిజెపి జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్రెడ్డి అన్నారు. గడపగడపకు బిజెపి కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని పెద్ద దేవులపల్లి , నర్లకంటి గూడెం గ్రామాలలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై కరపత్రాల ద్వారా ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం అమలు చేస్తున్న పలు



పథకాలలో కేంద్రం నిధులు ఉన్నాయని,వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లడమే తమ లక్ష్యం అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సుంకిరెడ్డి నారాయణ రెడ్డి, మండల కార్యదర్శి దామెర సంతోష్, శక్తి కేంద్ర ఇన్చార్జ గండికోట గోపి ,బూత్ అధ్యక్షులు కందుకూరి సైదులు, వెంకన్న ,తదితరులు పాల్గొన్నారు.




## క్రీడలతోనే మానసిక ఉల్లాసం

*కొండమల్లేపల్లి 21 ప్రభాతవార్త*



క్రీడలతోనే మానసిన ఉల్లాసం ఏర్పడుతుందని ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డులో విద్యుత్ స్టేషన్ గ్రౌండ్లో డివిజన్స్థాయి వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యంతో పాటు మానసిక వికాసం ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, ఎంపిటిసి రమావత్ రాణి రాజునాయక్, చింతకుంట్ల ఉప సర్పంచ్ ఏకుల సురేష్, ఏడవ వార్డు సభ్యులు జనార్ధన్, మల్లేష్, కృష్ణ, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## పూజలో పాల్గొన్న మాజీ ఎంఎల్ఏ

*కొండమల్లేపల్లి 21 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని సాగర్ రోడ్డులో గల శ్రీ వాసవి మాత ఆలయంలో దేవి నవరాత్రుల పూజలో దేవరకొండ మాజీ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్, ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్రెడ్డిలు శనివారం పాల్గొన్నారు. లలితా త్రిపుర సుందరి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని అన్నారు. అనంతరం వారిని ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమన్రెడ్డి, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు జనార్ధన్, ప్రధాన కార్యదర్శి గౌరు వెంకటేశ్వర్లు, కోశాధికారి ధనుంజయ, వెంకటయ్య, లక్ష్మయ్య, పాండరయ్య, శేఖర్, మిర్యాల శ్రీను, భక్తులు పాల్గొన్నారు.

## బిసిలకే ఎమ్మెల్యే టికెట్ఇవ్వాలి:లింగంగౌడ్

*మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 21 ప్రభాతవార్త*



మిర్యాలగూడ ఎమ్మెల్యే టికెట్ను సిపిఎం పార్టీ బిసిలకే కేటాయించాలని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ డిమాండ్ చేశారు. శనివారం స్థానికంగా అయన విలేకర్లతో మాట్లాడుతూ సిపిఎం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బిసిలకే కేటాయించాలని, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఇప్పటికే మూడుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేశారని, ఈసారి బిసిలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ బహిరంగ లేఖను విడుదల చేశారు. అయన వెంట బిసి సంఘం నాయకులు బంటు వెంకటేశ్వర్లు, రాంబాబుయాదవ్, సాయిరాం, మల్లిఖార్జున్లున్నారు.

# లలితా త్రిపుర సుందరీ దేవిగా కనకదుర్గ



పెన్‌పహాడ్, అక్టోబర్ 21, ప్రభాతవార్త: కనకదుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజు శనివారం శ్రీ లలిత త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన కనకదుర్గ అమ్మవారి మండపాల వద్ద మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. లింగాల గ్రామంలోకి కనకదుర్గ ఆలయంలో హైదరాబాద్ వాస్తవ్యులు ప్రొఫెసర్ బొందుగులపాటి మదుసుదన్‌రావు దంపతులు సుమారు రూ.25 వేల విలువ చేసే బంగారు బొట్టు బిళ్లను కనకదుర్గ అమ్మవారికి స్థానిక వేద పండితులు ఇరువంటి సత్యనారాయణ శర్మకు సమర్పించారు. అలాగే హైదరాబాద్ వాస్తవ్యులు కిరణ్ క్యాన్సర్ కేర్ హాస్పిటల్ వ్యవస్థాపకులు క్యాన్సర్ స్పెషలిస్ట్ డాక్టర్ కిరణ్‌కుమార్ దంపతులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కేసిరెడ్డి కోటిరెడ్డి, సర్పంచ్ మామిడి వెంకన్న, ఆలయ కమిటీ సభ్యులు మహిళలు భక్తులు పాల్గొన్నారు.

# ముచ్చటగా మూడవ సారి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం



ఆలేరు, అక్టోబర్ 21, ప్రభాతవార్త: ఆలేరు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి హ్యాట్రిక్ విజయం సాధిస్తారని 8వ వార్డు కౌన్సిలర్ దాసి నాగలక్ష్మి, సంతోష్ అన్నారు. శనివారం రోజున ఆలేరు మున్సిపల్ 8వ వార్డు భరత్ నగర్‌లో సునీత గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గం అభివృద్ధి గురించి ప్రతి ఓటరుకు వివరిస్తూ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు నారాయణ సిద్దులు, జిల్లా గ్రంథాలయం డైరెక్టర్ ఆడెపు బాలస్వామి, ఏఎంసీ డైరెక్టర్ పాశికంటి శ్రీనివాస్, చింతకింది శ్రీనివాస్, వార్డు మహిళా అధ్యక్షులు భానుమతి, యూత్ ప్రధాన కార్యదర్శి అందె భరత్, మీడియా కన్వీనర్ బాసని ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గెలుపు కోసం సమన్వయంతో పనిచేస్తాం



ఆలేరు, అక్టోబర్ 21, ప్రభాతవార్త: ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య గెలుపు కోసం సమన్వయంతో పనిచేస్తాం అని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి తెలిపారు. శనివారం రోజున స్థానిక ఇందిరా కాంగ్రెస్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను సంక్షోభం నెట్టే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. కార్యకర్తలు ఆరు గ్యారెంటీ కార్డులు సంక్షేమ పథకాలు గడపగడపకు వివరించాలని హస్తం గుర్తుకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎంఎ ఏజాజ్, ఎంపీటీసీ అరె ప్రశాంత్, సింగల్ విండో డైరెక్టర్ సాగర్‌రెడ్డి, మండల అధ్యక్షులు కలకుంట్ల లోకేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిగిరి విద్య సాగర్, వల్లపు ఉప్పలయ్య, జూకంటి సంపత్, కొల్లూరు గ్రామశాఖ శ్రీపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పండుగలకు వెళ్లేవారు జాగ్రత్తలు తీసుకోవాలి



సూర్యాపేటక్రైం, అక్టోబర్ 21, ప్రభాతవార్త: దసరా పండుగకు సెలవులు ప్రకటించిన విషయం తెలిసిందే, పండగ ఉత్సవాలను ప్రజలంతా ప్రశాంతంగా జరుపుకోవాలని ప్రజలందరికీ పండుగ శుభాకాంక్షలు జిల్లా ఎస్పీ రాహుల్‌హెగ్డే తెలిపారు. పట్టణాల నుండి, మండల కేంద్రాల నుండి సొంత గ్రామాలకు, దూరప్రాంతాలకు ఉత్సవాల అద ృఃు వెళ్లేవారు వారి ఇంటి వద్ద తాళం పెట్టాలని, ఇంటి ప్రక్కల వారికి సమాచారం ఇవ్వాలని, సీసీ కెమెరాలను యాక్టివేట్ చేసుకోవాలని కోరారు. అత్యవసర సమయాలలో పోలీస్ సేవలు కోసం డయల్ 100కు పోన్ చేయాలని తెలిపారు.

# నారాయణగూడెంలో అన్నదానం

పెన్‌పహాడ్, అక్టోబర్ 21, ప్రభాతవార్త: అన్ని దానాల కన్న అన్నదానం గొప్పదని ఎస్ ఫౌండేషన్ అధ్యక్షురాల గుంటకండ్ల సునీత జగదీశ్వర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని నారాయణగూడెం గ్రామంలో దుర్గాదేవి 20వ వార్షికోత్సవం సందర్భంగా ముఖ్యఅతిథిగా ఎస్ ఫౌండేషన్ అధ్యక్షురాలు గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ఉత్సక మిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. సేవక్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని సునీతరెడ్డి ప్రారంభించారు. దుబ్బగూడెం, మర్రిగూడెం, గ్రామాల్లో దుర్గాదేవి మండపాల దగ్గర శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు.

# ఘనంగా అన్నదానం

పెన్‌పహాడ్, అక్టోబర్ 21, ప్రభాతవార్త:



మండల పరిధిలోని అనంతారం గ్రామంలో దుర్గాభవాని యూత్ ఆధ్వర్యంలో దేవి శరన్ నవరాత్రి భైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భక్తి బావం కలిగి అన్నదాన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మామిడి రేవతి పరందాములు, ఉపసర్పంచ్ మామిడి మైసయ్య, యూత్ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బాధలో ఉన్న కుటుంబాలకు పరామర్శ

పెన్‌పహాడ్, అక్టోబర్ 21, ప్రభాతవార్త: ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందిన మండలంలో గుడిబండ తండా గ్రామానికి చెందిన భూక్యా వెంకటి, గుగులోతు శ్రీదేవి కుటుంబ సభ్యులను మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముదిరెడ్డి రంగారెడ్డి పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలిపి రూ. 5 వేల ఆర్థిక సహాయం అందించారు.



## సూర్యాపేట వార్త

# జూలూరి వెంకన్న మృతి పార్టీకి తీరనిలోటు



నూతనకల్, అక్టోబర్ 21, ప్రభాతవార్త: మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జూలూరి వెంకన్న మృతి పార్టీకి తీరని లోటని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుదాకర్‌రెడ్డి అన్నారు. శనివారం మృతుని భౌతిక ఖాయానికి పార్టీ జెండాను కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మహేశ్వరం చంద్రకళ వెంకన్న, గ్రామశాఖ అధ్యక్షులు బొడ్డుపల్లి అంజయ్య, జిల్లా నాయకులు పచ్చిపాల వెంకన్న, తీగల మల్లారెడ్డి, యాస పుల్లారెడ్డి, రాజబహదూర్ రెడ్డి, జటంగి గణేష్‌యాదవ్, మల్లయ్య, వెంకటరెడ్డి, కోటయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ట్రాన్సారంతో పొంచి ఉన్న ప్రమాదం

నూతనకల్, అక్టోబర్ 21, ప్రభాతవార్త:



విద్యుత్‌శాఖ అధికారుల నిర్లక్ష్యంతో విద్యుత్ ట్రాన్స్ఫారం వల్ల ప్రమాదం పొంచి ఉన్న సంఘటన మండల పరిధిలోని బిక్కుమల్లలో చోటు చేసుకుంది. గ్రామంలో నివాస గృహాల వద్ద రైస్ మిల్లుకు పోయే దారిలో విద్యుత్‌శాఖ వారు నిర్మించిన సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫారంకు రక్షణ వలయాలు లేకపోవడంతో పాటు ఎత్తు వైర్లు కూడా భూమిలో ఉండడం జరిగింది. ఇది సామాన్యులు పిల్లలు అందుకున్న అంత ఎత్తులోనే ఉండటం వల్ల ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయని సంబంధిత జిల్లా అధికారులు స్పందించి వెంటనే ట్రాన్స్ఫారాన్ని తొలగించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# తపాలా జీవిత బీమా నగదు అందజేత



నూతనకల్, అక్టోబర్ 21, ప్రభాతవార్త: ఇటీవల మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన మెంచు లింగయ్య పిల్లలమర్రి రాములమ్మల కుటుంబ సభ్యులకు తపాల భీమా నగదును సర్పంచ్ గుర్రం సత్యనారాయణ శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్టల్ బీమా కడుతూ మృతి చెందిన వారికి క్లైమ్ చేసి వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ఇస్తూ గ్రామ పోస్ట్ ఆఫీస్ తరపున మెంచు లింగయ్య కుటుంబానికి 1,21,000 లు పిల్లలమర్రి రాములమ్మ కుటుంబానికి 72000 లు మృతుల కుటుంబ సభ్యులకు అందజేశారు. ప్రైవేట్ సంస్థలను నమ్మి మోసపోకుండా కేంద్ర ప్రభుత్వ సంస్థ అయినా పోస్టల్ శాఖలో బీమా చెల్లించాలని లబ్ది పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తపాలా కార్యాలయ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ మారపంగా అశోక్, తపాలా సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# చేనేత మిత్ర పెండింగ్ బిల్లులు, ప్రభుత్వం వెంటనే చెల్లించాలి

## -చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు

మోత్కూరు ప్రభాతవార్త:

గత సంవత్సర కాలంగా చేనేత కార్మికులకు చెల్లించాల్సిన చేనేత మిత్ర పెండింగ్ బిల్లులు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని, చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన మోత్కూరు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ.. ప్రభుత్వం చేనేత మిత్ర పథకం ప్రారంభంలో మోగ్గం నేస్తూ, జియో ట్యాగ్ కలిగిన చేనేత కార్మికులకు నూలు కొనుగోలుపై 40 శాతం సబ్సిడీ ఇచ్చిందని తెలిపారు. నూలు కొనుగోలు చేసి, బిల్లులు చేనేత జౌళి శాఖ కార్యాలయంలో ఇచ్చిన 40 రోజులకు కార్మికుల ఖాతాలో జమ అయ్యేదని, కానీ ప్రభుత్వం ఇప్పుడు జియో ట్యాగ్ కలిగి, త్రీప్ట పథకంలో చేరిన వారికి నేరుగా కార్మికుల ఖాతాలో జమ చేస్తుందని అన్నారు. కానీ గతంలో నూలు ఖరీదు చేసి, చేనేత జౌళి శాఖ కార్యాలయంలో ఇచ్చిన డబ్బులు సంవత్సరకాలంగా పెండిర్ ఉన్నాయని, వాటిని ఎవంటనే కార్మికుల ఖాతాల్లో జమ చెయ్యాలని



ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. త్రిప్ట పథకంలో చేరిన వారికే చేనేత మిత్ర వర్తిస్తుందని నిబంధన సరికాదని, ఆర్థిక ఇబ్బందులతో అనేక మంది త్రిప్ట పథకంలో చెరలేకపోయారని, వారికి కూడా వర్తింప చెయ్యాలని కోరారు. చాలా మంది చేనేత కార్మికుల ఖాతాల్లో చేనేత మిత్ర డబ్బులు జమ కావడం లేదని, కార్మికులందరికి జమ అయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు వంగరి రాములు, పసునూరి నారాయణ, పసునూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరిలో కాంగ్రెస్ అభ్యర్ధిని గెలిపించండి

## కాంగ్రెస్ ర్త్రాష నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్

భువనగిరి ప్రభాతవార్త:



త్వరలో జగనన్న అసెంబ్లీ ఎన్నికల్లో భువనగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. పార్టీ అధినేత్రి సోనియా గాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకాలపై పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి శనివారం ఆయన భువనగిరి మండలంలోని వివిధ గ్రామాలలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అధికారంలోకి రానున్నదని, వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేసి రాష్ట్రాన్ని రంగాల్లో అభివృద్ధి చేయనున్నదని శివరాజ్ గౌడ్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకోవడానికి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. సోనియాగాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాల స్కీంతో బీలెత్తిన కేసీఆర్ కాపీ కొట్టి అదే తరహాలో మ్యానిఫెస్టోను తయారు చేశారని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడే గ్రామాలకు రోడ్లు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు రుణమాఫీ, ఆరోగ్యశ్రీ, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ తదితర ఎన్నో పథకాలను తీసుకువచ్చి అన్ని వర్గాల ప్రజలను ఆదుకున్న ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అన్నారు. రెడ్డినాయక్ తండాలో చనిపోయిన భక్త్ర్యా సాలమ్మ, భూక్యా దుంగరేకు, రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలైన భూక్యా మాలు, గుగ్లోత్ లింగ్యా, పచర్లే బోడు తండాలో బానోతు లక్ష్మణ్, దారావత్ రాకేష్‌లను శివరాజ్ గౌడ్ పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వల్లందాస్ ఆదినారాయణ, ఆర్‌టీఐ జిల్లా చైర్మన్ మహేష్ నాయక్, మండల నాయకులు కోట మహేందర్ ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షులు ఒరుగంటి ఆంజనేయులు, మోహన రెడ్డి, మండల మహిళా అధ్యక్షులు పిట్టల రజిత, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎర్ర శ్రీరాములు, ఎస్టి సెల్ అధ్యక్షులు రమేష్ నాయక్, మండల కార్యదర్శులు విట్టల్ వెంకటేష్, లూరయ్య, సంయుక్త కార్యదర్శులు సోకం రాజశేఖర్, గంగాదేవి రవి, పాండు నాయక్, గులాం రసూల్, ఎరుకల రాజు, పిట్టల వెంకటేష్, పులి రాజు, గ్రామశాఖ అధ్యక్షులు రఘు నాయక్, నర్సింహా నాయక్, నరేష్, ఉప సర్పంచులు తిరుపతి నాయక్, శ్రీను నాయక్, దశ్రు నాయక్, పాచ్య నాయక్, దేవుసింగ్ నాయక్, ఎల్.సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపిలును ఓడించండి

## మాజీ ఎమ్మెల్సీ, సీపీయంకేంద్ర కమిటీ సభ్యుడు సీతారాములు

భువనగిరి ప్రభాతవార్త:

ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బిజెపి, బిఆర్ఎస్ పార్టీలను ఓడించాలని మాజీ ఎమ్మెల్సీ, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు పిలుపునిచ్చారు. స్థానిక సుందరయ్య భవన్లో సిపిఎం జిల్లా కమిటీ సమావేశం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సీతారాములు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల ముందు సంవత్సరాలు కాలంలో ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని నేటికీ అమలు చేసిన పాపాన పోలేదన్నారు. పాత హామీలకు గతి లేదు గాని కొత్త హామీలు ఇవ్వడంలో అర్థం లేదన్నారు. ప్రభుత్వ పథకాల అమలు తీరు ఊరుకోడి ఇంటికో ఈకలాగా ఉన్నాయన్నారు. ఉద్యోగాల నియామకాల్లో పూర్తిగా వైఫల్యం చెందారని ఆయన విమర్శించారు. ప్రజలపై పన్నుల రూపంలో వసూలు చేసిన ధనాన్ని సంక్షేమ పథకాల పేరిట తమ సొంత కార్యకర్తలకు ప్రజాధనాన్ని లూటి చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికళవేళ అమలకు నోచుకుని అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చి ప్రజలను మభ్యపెడతున్నారని అన్నారు. దేశంలో నరేంద్ర మోడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మతోన్మాద చర్యలకు పాల్పడుతూ మేధావులను, జర్నలిస్టులను, హక్కుల కార్యకర్తలను అంతం చేస్తున్నారన్నారు. దేశంలో ఉన్న సంపద మొత్తాన్ని కార్పోరేట్ శక్తులకు అక్రమంగా అప్పనంగా కట్టబెడుతుందని ఆరోపించారు. దేశంలో లాభాలలో ఉన్న ఎల్ఐసి, రైల్వే, పోస్టల్, విమానయానం, విశాఖ ఉక్కు వంటి ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా అంబానీ, ఆదానిలకు కట్టబెడుతుందని విమర్శించారు. దేశంలో బిజెపి రెండవసారి అధికారంలో



వచ్చిన తర్వాత ప్రజలపై అనేక భారాలు మోపారని అన్నారు. ఇలాంటి పార్టీలను జరగబోయే ఎన్నికల్లో ఓడించి బుద్ధి చెప్పాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలను చైతన్యవంతులు చేయాలన్నారు. జరగబోయే ఎన్నికల్లో వామపక్ష, ప్రజాతంత్ర, అభ్యుదయవాదులను గెలిపించే చట్టసభల్లోకి పంపించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కారదర్శి జహంగీర్, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజ్, కల్లూరు మల్లేశం, దోనూరి నర్సిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు సిర్పంగి స్వామి, దయ్యాల నరసింహ, మాయ కృష్ణ, బొల్లు యాదగిరి, మద్దెల రాజయ్య, ఎండి పాషా, బూరుగు కృష్ణారెడ్డి, బబ్బూరి పోశెట్టి, బొడ్డుపల్లి వెంకటేష్, గుంటూర్ శ్రీనివాసచారి, గుండు వెంకట నర్సు, గంగాదేవి సైదులు, బండారు నరసింహా, దూడ యాదిరెడ్డి మద్దెపురం రాజు, బోలగాని జయరాములు, అవ్వరు రామేశ్వరి, గడ్డం వెంకటేష్, ఎంఏ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి భువనగిరి వార్త

## లలిత త్రిపుర సుందరీ దేవిగా అమ్మవారు

వలిగొండ ప్రభాతవార్త:



శరత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా వివిధ గ్రామాలలో నెలకొల్పిన దుర్గామాత 7వ రోజు భక్తుల లలిత త్రిపుర సుందరీ దేవిగా దర్శనమిచ్చారు. పట్టణంలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గా మాత మండపంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని నాగారం గ్రామంలో జ్ఞానేశ్వర్ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన అమ్మవారి మండపంలో మహిళలు కుంకుమార్చన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమార్చన చేయడం జరిగింది. భక్తులు మైసొల్ల మల్లేశం, పార్వతమ్మ ఆల్పహారం ఎర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా యూత్ సభ్యులు ఎంపీపీ నూతి రమేష్ రాజ్, పాశం సత్తిరెడ్డి, కంకాల కృష్ణయ్య, బోళ్ల శ్రీను, కొండూరు సాయి, ఎమ్మె మల్లెశం, బత్తిని సహదేవవ్, లింగయ్య, నాగారం సర్పంచ్ తీగల కృష్ణయ్య, ఎంపీటీసీ బెలిదె సునీత నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## పాముకాటుకు గురియై వ్యక్తి అస్తవ్యస్త

వలిగొండ ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని హనుమాన్ పార్ బాయిల్డ్ రైస్ మిల్లులో విశాఖ జల్లా తూని గ్రామానికి చెందిన కోమటిరెడ్డి రాజు ఆమాలీ పని చేస్తుండగా ప్రమాదవశాత్తు పాము కాటు వేయగా 108 వాహనంలో భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించి, వైద్యం చేస్తున్నట్లు వలిగొండ 108 సిబ్బంది శనివారం తెలిపారు.

## అమరులైన పోలీసులకు ఘననివాళులు

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:



ఆత్మకూర్(ఎం) పోలీస్ స్టేషన్‌లో శనివారం పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా అమరులైన ఎస్ఐ చాంద్ పాషా, ఎస్ఐ సిద్ధయ్య, ఏఎస్ఐ సుల్తాన్ మెయినోద్దీన్, పీసీ నాగరాజు, హెచ్‌జీ లింగయ్య చిత్రపటాలకు ఎస్ఐ నాగరాజు, పోలీస్ సిబ్బంది పూలామాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు చేసిన సేవలను స్మరించుకున్నారు.

## గాయత్రి రూపంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

బొమ్మలరామారం ప్రభాతవార్త:



మండల కేంద్రంలో శివ యువజన సంఘం, కట్ట శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా శనివారం దుర్గ అమ్మవారు గాయత్రీ దేవిగా ప్రజలకు దర్శనమిచ్చారు. అనంతరం మైసిరెడ్డిపల్లి మాజీ ఉపసర్పంచ్, ఎల్ఐసీ ఏజెంట్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి, భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుశంగల్ సత్యనారయణ, వైస్ ఎంపీపీ గొడుగు శోభ చంద్రమౌళి, మండల పార్టీ అధ్యక్షుడు పి.వెంకటేష్, బీఆర్ఎస్ నాయకులు సతీష్ గౌడ్, ఉపేందర్, యువజన సంఘం అధ్యక్షులు జూపల్లి మహేష్, శివాజీ యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా పోలీస్ సంస్మరణ దినోత్సవం

నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 21 ప్రభాతవార్త

నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. పోలీస్ అమర వీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా లయన్ ్స క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్‌రెడ్డి, ఎస్ఐ పరమేష్‌లు మాట్లాడుతూ ప్రజాస్వామ ్యన్ని, చట్టాన్ని ప్రజల ఆస్తులను రక్షణగా పోలీసులు తమ విధులను నిర్వర్తిస్తూ దేశంలో ఉగ్రవాదులు, అసాంఘిక శక్తులను అరికట్టే సమయంలో తమ ప్రాణాలను తా ్యగం చేసిన పోలీస్ అమర వీరులకు ఘనమైన నివాళులు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ వై.సత ్యనారాయణరెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్మన్ బట్టు మధు,ఛార్టర్ ప్రెసిడెంట్ కొణతం సీతారాంరెడ్డి, మాజీ అధ్యక్షులు శ్రీరాంరెడ్డి, కె.శ్రీనివాస్, ఎంజెఎఫ్ లైన్ కె.శ్రీనివాసరెడ్డి,




వల్లంశెట్ల రమేష్‌బాబు, ఎం.సైదులు, ఇంజమూరి వెంకటయ్య, పాండునాయక్, సత్యనారాయణ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అన్నదాన కార్యక్రమం

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 21 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణంలోని 17వ వార్డు మటన్ మార్కెట్ సెంటర్ వద్ద గౌడ మహిళ సంఘం, యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవీ శరన్నవరా త్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం భక్తులకు మహా అన్నదాన కార ్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సతీమణి రజిత సైదిరెడ్డి పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రజిత సైదిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో విజయదశమి పండగ ఎంతో ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గ కమిటి వారు అన్నదానం చేయడం అభినందనీయమన్నారు. అనంతరం కమిటి సభ్యులు రజిత సైదిరెడ్డిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ శోభ, బెల్లంకొండ సంధ్య, బ త్తిని ధనలక్ష్మి, కొమ్మగాని వెంకటరావమ్మ, బెల్ల ంకొండ మారెమ్మ, ఎరగాని మంగ, బత్తిని శైలజ, ఏలూరి రత్న, కప్పల భవాని, భూపతి లక్ష్మి, బెల్లంకొ ండ కవిత, బెల్లంకొండ లక్ష్మి, బెల్లంకొండ పద్మ, కోల సైదమ్మ, బాలబోయిన లక్ష్మి, దొంతగాని లక్ష్మి, గుండా లక్ష్మి, కోల సాయి, దొంతగాని మణిదీప్, కోలా అక్షిత్, బెల్లంకొండ చైతన్య, భూపతి వరలక్ష్మి మ్మ, ఏలూరు భాగ్యలక్ష్మి, రత్నకుమారి, భార్గవ్, దేవానంద్, సాయిభూపతి తేజు, కోలా ప్రేమ్, దొంతగాని భువన్, గుండు సాయి, దొంతగాని మహేష్, కందిబండ కార్తీక్, భూపతి మణి తదితరులు పాల్గొన్నారు.



### అలరించిన మోహినీ భస్మాసుర నాటకం ....

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మటన్ మార్కెట్ సెంటర్‌లో దుర్గామాత ఉత్సవ కమిటి ఆధ్వర ్యంలో ఏర్పాటు చేసిన మోహినీ భస్మాసుర నృత్యనాటకం, జానపద నృతా ్యలు ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో భస్మాసురుడిగా దొంతగాని సత్యనారాయణ, మోహినీగా బి.అఖిల, శివుడిగా భద్రాచలం, విష్ణువుగా దాసరి సుకన ్య, నారదుడిగా ములకలపల్లి శ్రీను నటించి మెపి ్పంచారు. ఈ కార్యక్రమంలో ఉండేటి నవ్య, వేముల శ్రీహరి, చరవాది చరణ్, నర్సి ంహనాయుడు, సాయి, హేమంత్, గొట్టెముక్కల రాములు, బండి చెన్నకేశవులు పాల్గొన్నారు.

# ఓజో ఫౌండేషన్ చైర్మన్, ఫార్వర్డ్ బ్లాక్ ఎమ్మెల్యే అభ్యర్థి రఘు

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 21 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజల మద్దతు, దుర్గామాత ఆశీస్సులతో పోటీ చేస్తున్నానని ఓజో ఫౌండేషన్ చైర్మన్, ఆలిండియా ఫార్వర్డ్‌బ్లాక్ ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లుట్ల రఘు అన్నారు. శనివారం హుజూర్‌నగర్ పట్టణంలోని మల్లన్ననగర్‌లో దుర్గామాత కమిటి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో బడుగు, బలహీన వర్గాల అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు నియోజకవర్గ ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. నియోజకవర్గంలోని లింగగిరి, శ్రీనివాసపురం, అమరవరం గ్రామాల్లో ప్రచారం నిర్వహించినట్లు చెప్పారు. నియోజకవర్గంలో ఏ మచ్చ లేని అవినీతి రహిత వ్యక్తిగా ఎన్నికల్లో



నిలబడుతున్నానని తెలిపారు.ఎన్నో సేవా కార్యక్రమాలు నిరుద్యోగులకు ఉద్యోగాల శిక్షణ కోసం కోచింగ్‌లు, దేవాలయాలు, చర్చిలు, కబరస్తా ్నల్లు, వివిధ పాఠశాలలకు ఆర్థిక సహాయం చేసి అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ప్రజలందరు తనకు మద్దతు తెలపాలని కోరారు. ఆయన వెంట ఫార్వర్డ్ బ్లాక్ సభ్యులు, మహిళలు పాల్గొనా ్నరు.

# బిఆర్‌ఎస్ పార్టీలో చేరికలు

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 21 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర ్గంలోని చింతలపాలెం మండలం నక్కగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుల 16 కుటుంబాలు ఆ పార్టీకి రాజీనామా చేసి హుజూర్‌నగర్ ఎమె ్మల్యే శానంపూడి సైదిరెడ్డి ఆధ్వర్యంలో బిఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి తగిన ప్రాధాన్యత ఇస్తామన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని అన్నారు. రానున ్న ఎన్నికల్లో తనగెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా పార్టీలో జి.చిన్నేశ్వరరావు, నాగరాజు, శ్రీను, రామాంజనేయులు, బి.సైదా, జి.బాబి,తిరుమలరావు, పవన్, గోవర్ధన్, జాను, నర్సి ంహ తదితరులు పాల్గొన్నారు.

# పేద మహిళకు కుట్టు మిషన్ పంపిణీ

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 21 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన పేద మహిళకు వాసవి వనితా లెజండ్ క్లబ్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ ఇవ్వడం జరిగింది. ఈ కార్య క్రమంలో అధ్యక్షురాలు సుభాషిణి, సెక్రటరీ మనూష, స్రవంతి, 4వ వార్డు కౌన్సి లర్ ఒరుగంటి నాగేశ్వరరావు, ఆర్యవైశ్య సంఘం నాయకులు వంగవీటి లోకేశ్వరరావు, ఉప్పాల రాంనరేష్, తమ్మన సుజాత తదితరులు పాల్గొన్నారు.






# శ్రీలలిత త్రిపుర సుందరీదేవిగా అమ్మవారు

నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 21 ప్రభాతవార్త



దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడవరోజు శనివారం నేరేడుచర్లలోని శ్రీవిజయదుర్గ ఆలయం, అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో అమ్మవారిని శ్రీలలిత త్రిపుర సుందరీదేవిగా అలంకరించారు. ఆలయ పూజారులు మొలుగు శ్రీనివాసాచార్యులు, ఉగ్రదండి శివప్రసాదశర్మల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీలలిత త్రిపుర సుందరీదేవిగా అలంకరణలో ఉన్న అమ ్మవారిని అత్యధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. మండలంలోని జానల్‌దిన్నె గ్రామంలో ఆలయ ధర్మకర్త రమణయ్య ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా శనివారం అమ్మవారిని ఆలయపూజారి కిశోర్‌శర్మ, శ్రీమహలక్ష్మిదేవిగా అలంకరణ చేశారు. ఈ పూజా కార్య క్రమంలో ఆలయ కమిటి చైర్మన్లు కొణతం ఆది రెడ్డి, రాచకొండ రామకోటేశ్వరరావు, నాగండ్ల శ్రీధర్, కొణతం చినవెంకటరెడ్డి, కె.సూరిబాబు, కొణతం కృష్ణారెడ్డి, కొణతం రాంరెడ్డి, ఆకారపు వెంకటేశ్వర్లు, కిషోర్, మాశెట్టి మోహన్, గరిణె సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవకై ప్రాణాలొడ్డిన అమర పోలీసులకు నివాళి

హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 21 ప్రభాతవార్త




దేశ సేవలో శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజాసేవకై ప్రాణాలొడ్డిన పోలీసులు ధన్యులని హుజూర్‌నగర్ సిఐ రామలింగారెడ్డి అన్నారు. శనివారం పోలీస్‌అమరుల సంస ్మరణ దినోత ్సవం సందర్భంగా అమర వీరుల త్యాగాలను స్మరిస్తూ హుజూర్‌నగర్ పట్టణంలో పోలీస్ సిబ ్బంది ర్యాలీ నిర్వహించి అనంతరం పట్టణంలోని శాంతి సెంటర్‌లో అమరస్థూపం వద్ద పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిఐ రామలింగారెడ్డి మాట్లాడుతూ పోలీసులు ప్రజా సేవ కోసం పని చేస్తున్నారని అలాంటి వారికి శాంతి భద్రతల విషయంలో సహకరించాలన్నారు. ఈ కార్య క్రమంలో పాలకీడు, నేరేడుచర్ల, గరిడేపల్లి, హుజూర్‌నగర్, మఠంపల్లి ఎస్ఐలు లింగ య ్య, పరమేష్, వెంకటరెడ్డి, జహంగీర్, బాలకృష్ణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మార్కెట్ గోదాంలో పోలింగ్ సామాగ్రి

హుజూర్‌నగర్‌రూరల్ అక్టోబర్ 21 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా 89వ అసెంబ్లీ నియోజకవర్గంకు పోలింగ్‌కు సం బంధించిన ఈవిఎంలు, వివి ప్యా డ్స లు, ఇతర ఎన్నికల సామాగ్రిని హుజూర్‌నగర్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ గోదాంలో శనివారం భద్రపరిచారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్డివో జగదీశ్వర్‌రెడ్డి, తహసిల్దార్ నాగార్జునరెడ్డి, కమలాకర్, నాయబ్ తహసిల్దార్లు, రాజకీయ నాయకులు తన్నీరు మల్లికారు ్జన్, మీసాల కిరణ్ తదితరులుపాల్గొన్నారు.

# కట్టుదిట్టమైన భద్రత నడుమ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు తరలింపు

భువనగిరి ప్రభాతవార్త: సాధారణ ఎన్నికల నిర్వహణ కోసం కట్టుదిట్టమైన భద్రత నడుమ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని ఈవీఎం యంత్రాల గోడౌన్ నుండి ఆయా అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలకు తరలించారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే. జెండగే, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి. వీరారెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ. భాస్కరరావు పర్యవేక్షణలో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నకధ్బందీ ఏర్పాట్ల నడుమ ఈవీఎంల తరలింపు ప్రక్రియ నిర్వహించారు. రాండమైజేషన్ జాబితాను అనుసరిస్తూ కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లు, వి.వి.ప్యాట్లను పోలీసు బందోబస్తు నడుమ ప్రత్యేక వాహనాల్లో వాటిని నియోజకవర్గ కేంద్రాలకు తరలించి స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపర్చారు.



# యువత చెడు వైపు దృష్టి పెట్టకుండా క్రీడల పట్ల శ్రద్ధ వహించాలి

## -ఎమ్మెల్యే పైల్ల శేఖర్ రెడ్డి

భువనగిరి ప్రభాతవార్త: యువత చెడు లక్షణాలు వైపు దృష్టి మళ్లించకుండా క్రీడల పట్ల శ్రద్ధ పెట్టి జాతీయ అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదగాలని ఎమ్మెల్యే పైల్ల శేఖర్ రెడ్డి అన్నారు. జీపిఆర్‌సిఆర్ ఇన్ఫ్రాడెవలపర్స్ వారు నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన విజేతలకు బహుమతుల అందజేసే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు నగదు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..క్రీడలను ప్రభుత్వం ఎల్లప్పుడు ప్రోత్సహిస్తూనే ఉందని గత ప్రభుత్వాలు విడుదల చేయని కోట్ల రూపాయల నిధులను కేటాయించిందని పేర్కొన్నారు. క్రీడలు అంటే తనకెంతో ఇష్టమని క్రీడలకు తన వంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. క్రీడలు క్రీడాకారుల యొక్క నైపుణ్యాన్ని బయటకి తీసి ఎల్లప్పుడు చురుకుగా ఉంటాడని శరీర దారుఢ్యాన్ని బయటకి తీసి ఎల్లప్పుడు చురుకుగా ఉంటాడని శరీర దారుఢ్యాన్ని పెంచి వ్యక్తిత్వ వికాసానికి దోహద పడతాయన్నారు. టోర్నమెంట్‌లో గెలుపొందిన మొదటి విజేత టీంకు రూ.50వేలు, రెండవ బహుమతి కింగ్స్ 11టీం వారికి రూ.25వేలు, మాన్ ఆఫ్ ది సిరీస్ బెస్ట్ బౌలర్కు రూ.3వేలు చొప్పున ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, బీబీనగర్ జెడ్పీటీసీ గోలి ప్రణీత పింగళిరెడ్డి, పులిగిల్ల సర్పంచ్ జక్క వెంకట్ రెడ్డి, మద్ది వెంకట్ నరసింహా రెడ్డి, ఆర్గనైజర్స్ కోళ్ల గంగాధర్, ఈదరి సతీష్ యాదవ్, ఆబోతుల కేతన్, ఊపిరి చేతన్ రెడ్డి, పెంట నితీష్, సంతోష్ రెడ్డి, బాలరాజు యాదవ్, సంపత్ గౌడ్, దినేష్, హరీష్, నవీన్, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.



# సీఎం కేసిఆర్ దత్తత వాసాలమర్రి గ్రామం అభివృద్ధి ఎందుకు చేయలేదు

తుర్కపల్లి ప్రభాతవార్త: సీఎం కేసిఆర్ దత్తత విగ్ర గ్రామమైన వాసాలమర్రి అభివృద్ధి ఎందుకు చేయలేదని కాంగ్రెస్ పార్టీ ఆలేరు అసెంబ్లీ అభ్యర్థి బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం తుర్కపల్లి మండలంలో నిర్వహించిన ప్రజా చైతన్య యాత్రలో భాగంగా, యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం, తుర్కపల్లి మండలంలో రెండోరోజు ప్రచారం కొనసాగుతుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మండలంలోని సీఎం కేసిఆర్ దత్తత గ్రామం వాసాలమర్రి ఎమ్మెల్యే గొంగిడి సునీత దత్తత గ్రామం కొండాపూర్, గోపాలపురం, నాగయపల్లి, చిన్నలక్ష్మపూర్, పొత్తి మల్రితాండ, కెపుల తాండ, ధర్మారం, పెద్దతాండ, గ్రామాల్లో ప్రచారం కొనసాగింది. అధికారంలో లేనప్పుడే అనేక గ్రామాల్లో సేవ కార్యక్రమాఉల చేశామన్నారు. వాసాలమర్రి గ్రామంలో సీఎం కేసిఆర్ దోస్తు అని చెపుకున్న ఆకుల అగవ్వను కలసి ఓటు వెయ్యమని కోరారు. గ్రామంలో ఎక్కడ చూసిన పెంకుటిల్లే ఉన్నాయని, దత్తత తీసుకున్న అభివృద్ధి ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ఒక్కసారి చేయి గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపిస్తే ప్రభుత్వంతో, నా సొంత నిధులతో గ్రామాలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. విద్యార్థులు, సకల జనులు ఆత్మబలిదానాలను చూసి చెల్లించి తెలంగాణ రాష్ట్రాన్ని సహకారం చేసిన గొప్ప నాయకురాలు సోనియా గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిరి శెట్టి నరసింహులు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాళే సమలత, ఎంపీటీసీలు కానుగంటి శ్రీనివాస్ యాదవ్, ధనావత్ మోహన్ బాబు, జిల్లా ఉపాధ్యక్షులు భుక్యా రాజారాం, మండల ఉపాధ్యక్షులు బొంత రాములు, మండల మహిళా శాఖ అధ్యక్షురాలు ఆయినాల చైతన్య మహేందర్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు రామగోని వెంకటేష్, మండల యూత్ అధ్యక్షుడు బాలు యాదవ్, వాసాలమర్రి గ్రామశాఖ అధ్యక్షుడు దొమ్మాట బాబు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ భారీ ర్యాలీ

భువనగిరి ప్రభాతవార్త: మాజీ కౌన్సిలర్ యువ నాయకుడు పోలిశెట్టి అనిల్ కుమార్ ఆయన అనుచరులు కాంగ్రెస్ నాయకులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారందరికీ కాంగ్రెస్ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర నాయకులు, భువనగిరి అసెంబ్లీ పార్టీ అభ్యర్థిగా భావిస్తున్న కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. చెరువు కట్ట నుండి ప్రారంభమైన బైక్ ర్యాలీ హైదరాబాద్ చౌరస్తా, ఏరియా ఆసుపత్రి మీదుగా జయదేవ్పూర్ చౌరస్తా, ప్రిన్స్ చౌరస్తా, నుండి కొత్త బస్టాండ్ వినాయక చౌరస్తా మీదుగా పాత బస్టాండ్ నుండి అర్బన్ కాలనీకి చేరుకుంది. కాలనీలో ఏర్పాటు చేసిన సభలో అనిల్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. కర్ణాటక తరహాలో పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో కాంగ్రెస్ నడిపిస్తుందన్నారు. 6 గ్యారంటీ పథకాలను కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామన్నారు. ఈసారి భువనగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండాను ఎగరవేయాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ మేనిఫెస్టోను బిఆర్ఎస్ నాయకుడు, ముఖ్యమంత్రి కేసీఆర్ కాపీ కొట్టి ప్రజల మద్దతును పొందాలని చూస్తున్నారని, కానీ బీఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని ఎద్దేవా చేశారు. ఓపెన్ టాప్ జీపులో అనిల్ కుమార్ రెడ్డి ఆయన అనుచరులు పార్టీ కూర వెంకటేష్, కుక్క దూబు సోమయ్య, పోలిశెట్టి అనిల్, వెంకటేష్‌లు నిలబడి ప్రజలకు అభివాదం చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు.






# పోలీస్ అమరవీరుల స్మారక దినోత్సవం సందర్భంగా రక్తదానం

మునగాల, అక్టోబర్ 21, ప్రభాతవార్త: శనివారం పోలీస్ అమరవీరుల స్మార దినోత్సవం సందర్భంగా కోదాడలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మునగాల పీఎస్ నుంచి ఎస్ఐ లోకేష్, అలాగే కోదాడ డిఎస్పీ ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొంచుకోవడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ రక్తదాన అనేది ఒక ప్రాణానికి మేలుకొల్పే విషయం అని ప్రతి ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోట వెంకటేశ్వర్లు, కోట వెంకన్న, మన్మధుడు, సోమయ్య, నరేష్, తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే సీటు కేటాయింపులో గిరిజనులకు అన్యాయం

మునగాల, అక్టోబర్ 21, ప్రభాతవార్త: మునగాల మండల కేంద్రంలోని లంబాడి విద్యార్థి సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు మూడవత్ రవిచంద్ శనివారం కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గంలో దాదాపు గిరిజన ఓట్లు 50 వేలకు పైగా ఉండగా ఇప్పుడు దాకా ఏ పార్టీ కూడా గిరిజనులకు టికెట్ కేటాయించలేదు. కాబటి ఈసారి జరగబోయే ఎన్నికల్లో కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్, బిజేపీ, బీఆర్ఎస్ వైయస్సార్ తెలంగాణ పార్టీ అన్ని పార్టీలు గిరిజనులకు టికెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. టికెట్ కేటాయించపోతే గిరిజన మేధావులను ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలో దింపి అన్ని పార్టీలకు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఏ పార్టీ గిరిజనులకు టికెట్ కేటాయిస్తారో ఆ పార్టీకి లంబాడి విద్యార్థి సేన సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు.

# మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్‌గా న్యాయవాది బొమ్మ వెంకటేష్

భువనగిరి ప్రభాతవార్త: యాదాద్రి భువనగిరి జిల్లా కోర్టు మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్‌గా పట్టణానికి చెందిన న్యాయవాది బొమ్మ వెంకటేష్‌ను బార్ అసోయేషన్ అధ్యక్షులు నాగారం అంజయ్య ఆధ్వర్యంలో శనివారం ఆయనకు పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. తన నియామకానికి సహకరించిన తోటి న్యాయవాదులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు బొబ్బల కేశవరెడ్డి, గోదా వెంకటేష్, ఐలయ్య, నరేష్, ప్రసాద్, లక్ష్మీ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రీశుడికి బంగారు పూతతో మూడు వెండి కిరీటాలు బహూకరణ

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త : యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారికి కాకుమాను శ్రీనివాసరాజు దంపతులు మూడు బంగారు పూతతో కలవైన మూడు వెండి కిరీటాలను బహూకరించారు. వాటి మొత్తం బరువు 950 అని తెలియజేశారు. శనివారం శ్రీస్వామి దర్శనార్థం విచ్చేసిన వీరు ముందుగా కిరీటాలను బహూకరించారు. శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజల అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రఘు, సూపరింటెండెంట్ సురేందర్‌రెడ్డి, ఆలయ అధికారులు పాల్గొన్నారు.



## మహిళల అలుపెరగని పోరాటం

### ....జెరిపోతుల ధనుంజయగౌడ్

చండూరు,21అక్టోబర్,ప్రభాతవార్త: తమిళనాడులో వాచాతి గ్రామ ప్రజలపై అఘాయిత్యాలకు పాల్పడిన నేరస్తులపై మహిళలు అలుపెరగని పోరాటం చేసి విజయం సాధించారని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయగౌడ్ అన్నారు.శనివారం చండూరు మండల పరిధిలోని నెర్మట గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేరస్తులకు హైకోర్టు శిక్షవిధించిందని,బాధితులకు నష్టపరిహారం ఇవ్వాలని కోర్టు ఆదేశించిందని తెలిపారు.వారి పోరాటానికి ప్రజా సంఘాలు జేజేలు అభినందనలు తెలిపాయి. గిరిజనులపై అధికారులు దౌర్జన్యం చేశారని, మహిళలపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారని , ఏఐకెఎస్,తమిళనాడు ట్రైబల్ అసోసియేషన్, ఐద్వా, వ్యవసాయ కార్మిక సంఘం సిపిఎం నాయకత్వంలో సుదీర్ఘ పోరాటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు బురుకల అంజయ్య, బురకల నగేష్, స్వామి, యాదయ్య, సైదులు, నరసింహా, తదితరులు పాల్గొన్నారు.






## రైతుబంధు పెంపుపై హర్షం వ్యక్తం

మర్రిగూడ,21అక్టోబర్,ప్రభాతవార్త: విడతలవారిగా రైతు బంధు పెంపుపై నాంపల్లి , మర్రిగూడ రైతుబంధు సమితి మండల కన్వీనర్లు ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి, బచ్చు రామకృష్ణలు హర్షం వ్యక్తం చేశారు.శనివారం వారు మండల విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఎకరాకు పదివేల రూపాయలు ఇవ్వగా, ఈ సారి సిఎం కెసిఆర్ విడతలవారిగా 16వేల రూపాయలకు పెంచడం రైతుల పక్షాన హర్షనీయమని పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుపక్షపాతి అని అన్నారు. కార్యక్రమంలో వారి వెంట నాంపల్లి మండల రైతులు ఉన్నారు.

## ఎసిఎఫ్ క్యాంపులు



మర్రిగూడ,21అక్టోబర్,ప్రభాతవార్త: మర్రిగూడ మండల టిబి,లెప్రసి నోడల్ అధికారి జె.ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం తూర్పుతండా, అజిలాపురం గ్రామాలలో ఏసిఎఫ్ క్యాంపు నిర్వహించారు. గ్రామస్తులకు టిబి పరీక్షలు నిర్వహించారు. అనంతరం ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ టిబి సూక్ష్మ బ్యాక్టీరియా ద్వారా దగ్గు తుమ్ము ద్వారా ఒకరినుండి మరొకరికి వ్యాపిస్తుందని అన్నారు.వ్యాధి సోకిన వ్యక్తి దగ్గినప్పుడు రక్తంతో కూడిన తెమడ వస్తుందని, ఆకలి లేకపోవడం, బరువు కోల్పోవడం, వ్యాధినిరోధకశక్తి తగ్గడం,నిరంతరం ఛాతిలో నొప్పి తదితర లక్షణాలను వివరించారు. ప్రాణాలకు ముప్పు వాటిల్లకముందే ప్రాథమిక దశలోనే డాక్టర్ సలహామేరకు ప్రభుత్వాసుపత్రిలో తెమడ ,ఎక్స్ రే పరీక్షలు చేయించుకోవాలని, వ్యాధి నిర్థారణ అయిన వారికి ఆసుపత్రిలో ఉచిత మందులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.అనుమానిత లక్షణాలు ఉన్న వారినుండి శాంపిల్స్ సేకరించి ఆసుపత్రికి పంపడం జరిగిందన్నారు. టిబి రహిత మండలంగా చేయడానికి మండల ప్రజలు సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు అరుణ, ఫైమీన్, అజయ్, ఆశవర్కర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మూడు లక్షలు మించితే ఆధారాలు తప్పనిసరి

### ...ఎస్ఐ రంగారెడ్డి



మర్రిగూడ,21అక్టోబర్,ప్రభాతవార్త: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రజలు,వ్యాపారస్తులు లావా దేవీలకోసం ఎవరైనా డబ్బులు రవాణా చేయడంలో మూడు లక్షల వరకు నగదు రవాణా చేయవచ్చని ,అంతకు మించి నగదును తీసుకెళితే సరైన ఆధారాలు తప్పని సరిగా చూపించాలని మర్రిగూడ ఎస్ కె.రంగారెడ్డి తెలిపారు.శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు గతంలో 50వేల నగదును తీసుకెళుతుండగా పట్టుకోవడం జరిగిందని,దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని,దీనిని దృష్టిలో ఉంచుకుని మూడు లక్షల రూపాయల వరకు మినహాయింపు ఇస్తున్నట్లు రాష్ట్ర ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## బీఆర్ఎస్ సంక్షేమ పథకాలకు ఆకరిషతులై పార్టీలో చేరికలు

### -చిల్కమర్రి గ్రామం నుండి 30మంది కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరిక



పెద్దఅడిశర్లపల్లి,అక్టోంబర్21,ప్రభాతవార్త: బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమ ంత్రి కేసీఆర్ చేసు_న్న అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్క కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటామని ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు,పిఏసీఎస్ చైర్మన్ యల్గూరి వల్లపురెడ్డి అన్నారు.శనివారం నాడు మండలంలోని చిల్కమర్రి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీలకు చెందిన 30 మంది కుటుంబాలు ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు యల్గూరి వల్లపురెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలను కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమా పథకాలకు ఆకర్షితులై పలువురు పార్టీలో చేరుతున్నారు.ప్రతీ బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి పార్టీ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అర్వపల్లి సరితనర్సింహ్మా, కోదండపురం ఆలయకమిటి సభ్యులు ముచ్చర్ల ఏడుకొండల్ యాదవ్,బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తోటకూరి పరమేష్, సీనియర్ నాయకులు ముత్యంరావు,పాల్వాయి రంగారెడ్డి,గోర్ల శ్రీనివాస్, పిఏసీఎస్ డైరెక్టర్ తేరా మణిపాల్‌రెడ్డి,మార్కెట్ కమిటి సభ్యులు యర్ర యాదగిరి,బీసీ సెల్ మండల అద్యక్షులు బొడ్డుపల్లి మహేందర్, అని ్న గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మండల నాయకులు బోల్లిగోర్ల కొండల్, రహిమ్, కర్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తా : ఎమ్మెల్యే పైళ్ల

బీబీనగర్, అక్టోబర్ 21 పభాతవార్త భువనగిరి నియోజకవర్గం ఇప్పటికే ఊహించిన దాని కన్నా అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం కోసం నిరంతరం పాటుపడతానని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని వెంకిర్యాల గ్రామంలో ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా శనివారం ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కేసిఆర్ వచ్చాకనే వంద ఏళ్లు పాలించిన కాంగ్రెస్ పాలనలో లేని ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి దొమ్మిదేళ్ల కాలంలోనే అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలిపాడన్నారు. బిఆర్ఎస్ గెలుపుతోనే మరింత అభివృద్ధి సాధ్యమౌతుందన్నారు. రైతు బంధు పథకం కింద రూ.16000లకు పెంచామన్నారు. పెన్షన్లను సైతం పెంచా మన్నారు. సౌభాగ్యలక్ష్మీ పథకం కింద మహిళలకు రూ.3 వేలను కేటాయించామన్నారు. అన్నపూర్ణ పథకం కింద రేషన్ కార్డులపై సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మరోసారి తనకు అవకాశం కల్పించి అభివృద్ధి సాధించేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, రైతు కో-ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు, సర్పంచు అరిగె సుదర్శన్, బిఆర్ఎస్ నాయకులు గాదె నరేందర్‌రెడ్డి, ఆకుల ప్రభాకర్, మాదారం రామ్‌కుమార్, సోం రమేష్ తదితరులున్నారు.



## అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే

నార్కట్‌పల్లి, అక్టోబర్ 20 ప్రభాతవార్త



మండలంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించ బడుతున్నాయి. మండల కేంద్రంలోని కనకదుర్గా కాలనీలో ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మంటపంలో వేంచేసి ఉన్న అమ్మవారిని దర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వహించారు స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య.అమ్మవారి కృపతో నియోజకవర్గం అభివృద్ధికి పూర్తి కృషి చేస్తున్నానని ప్రజలు బిఆర్ఎస్‌కు సహకరించి మన ప్రాంతం సస్య శ్యామలంగా మారేందుకు సహకరించాలని కోరారు.అనంతరం కమిటి సభ్యులు ఆయను శాలువాలు పూలమాలలతో సన్మానించి అమ్మవారి తీర్థ ప్రసాదా లను అందజేశారు. కార్యక్రమంలో ఉత్సవ నిర్వహణ కమిటి సభ్యులు, పలువురు ప్రజాప్రతినిధులు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## దైవ చింతనతో మానసిక ప్రశాంతత : వీరేశం

కట్టంగూర్, అక్టోబర్ 21 ప్రభాతవార్త దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని మాజీ ఎమ్మెల్యే వీరేశం అన్నారు. శనివారం రాత్రి మండలంలోని పరడలో శ్రీదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత విగ్రహం వద్ద ప్రత్యేక పూజలను నిర్వహించి అనంతరం ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి2 మాద యాదగిరి, మాజీ జడ్పీటిసి సుంకరబోయిన నర్సింహ, మాజీ సర్పంచి పుట్టా నర్సింహారెడ్డి, గడుసు సుధీర్‌రెడ్డి, మిట్టపల్లి శివశంకర్,మణ్ణెం మణిదీప్, మంగదుడ్ల శ్రీనివాస్, దడిపల్లి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# తనిఖీల్లో పట్టుబడే నగదు, బంగారం సీజ్ చేసేటప్పుడు మార్గదర్శకాలు పాటించాలి

**- ఎన్నికల అధికారి వికాస్ రాజ్, డిజిపి అంజనీ కుమార్**




**భువనగిరి ప్రభాతవార్త:** రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నిర్వహించే తనిఖీల్లో పట్టుబడే నగదు, బంగారం సీజ్ చేసేటప్పుడు ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. శనివారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, రాష్ట్ర డీజీపీ అంజని కుమార్, ఇతర రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులతో కలిసి ఎన్నికల నియమావళి ఉల్లంఘనలపై ఫిర్యాదులు, ఎంసీఎంసీ, నగదు, బంగారం పట్టివేత, సి విజల్ యాప్ తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని, రాజీకయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల ప్రచారం సంబంధించి సమావేశాలు, సభలు నిర్వహించుకునేందుకు సువిధ యాప్ ద్వారా, ఆఫ్‌లైన్‌లో వచ్చే దరఖాస్తులకు ఎప్పటికప్పుడు సకాలంలో అనుమతులు మంజూరు చేయాలని, క్షేత్రస్థాయిలో జరిగే ఎన్నికల ప్రచారంలో వినియోగించే ఆడియో, వీడియోలను పరిశీలించి ఎంసిఎంసి ధృవీకరించాలని, ప్రతి రోజూ ఎంసిఎంసి, సువిధ యాప్, ఆఫ్ లైన్ దరఖాస్తులపై దృష్టి సారించాలని అన్నారు. ఎన్నికల సమయంలో నిర్వహించే తనిఖీల్లో నగదు, బంగారం సీజ్ చేసే సమయంలో పాటించాల్సిన నిబంధనలపై క్షేత్రస్థాయి అధికారులకు సంపూర్ణ అవగాహన కల్పించాలని, నగదు సీజన చేసే సమయంలో సంబంధిత వ్యక్తులకు సీజ్ చేస్తున్న నగదు, బంగారం వివరాలు, ఎక్కడ ఆప్పీల్ చేయాల్సి ఉంటుంది అనే అంశాలను తెలియజేస్తూ తప్పనిసరిగా అందించాలని అన్నారు. సీజ్ చేసిన బంగారం, నగదు 10 లక్షల కంటే తక్కువైతే వెంటనే జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ సెల్‌కు అప్పగించాలని, 10 లక్షల కంటే ఎక్కువ నగదు సీజ్ చేస్తే ఐటీ అధికారులకు అప్పగించాలని అన్నారు. సదరు నగదుపై వచ్చే అప్పీల్లను సంబంధిత గ్రీవెన్స్ సెల్, ఐటీ అధికారులు పరిశీలించి నిబంధనలు, ఆధారల ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటారని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటిక్ సర్వే లెన్సు బృందాలు, వీడియో సర్వే లెన్సు బృందాలతో పాటు తప్పనిసరిగా వీడియో కెమెరా సౌకర్యం ఉండాలని, ప్రతి తనిఖీ వీడియో కెమెరాలో రికార్డు చేయాలని అన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వల్నరబుల్ పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ పూర్తి చేయాలని సూచించారు. వల్నరబుల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించే సమయంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల అందించే ఫిర్యాదులను సైతం దృష్టిలో ఉంచుకోవాలని పేర్కొన్నారు. జిల్లాలో ఓటర్ స్లిప్పులు త్వరగా ముద్రించి పంపిణీ చేసే విధంగా కార్యాచరణ రూపొందించుకోవాలని, సామాజిక మాధ్యమాలలో ఎన్నికల నిర్వహణపై వస్తున్న వదంతులు, అపోహాలను నివృత్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే, డిప్యూటీ పోలీస్ కమీషనర్ రాజేష్ చంద్ర, అసిస్టెంట్ పోలీస్ కమీషనర్లు వెంకట్ రెడ్డి, శివరాంరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సునంద, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి సాహితి, ఎన్నికల విభాగం సూపర్డెంట్టు రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.





# ఎన్నికల కోడ్ ఉల్లంఘన ఫిర్యాదులపై సత్వరమే స్పందించాలి

**- రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్**



**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ:** ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలకు సంబందించి వచే ్చ ఫిర్యాదులపై సత్వరమే స్పందించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ సూచించారు. సాధారణ ఎన్నికల నేపథ్యంలో వివిధ అంశాలకు సంబందించి చేపట్టాలి ్సన చర్యలు, పాటించాల్సిన చర్యలు, పాటించాల్సిన జాగ్రత్తలపై శనివారం రాష్ట్ర డిజిపి అంజనీకుమార్‌యాదవ్‌తో కలిసి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ఎన్నికల అధికారులు, ఎస్పీలు, పోలీస్ కమీషనర్లకు సిఈఓ దిశానిర్ధేశం చేశారు. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ఉల్లంఘన ఫిర్యాదులను సత్వరమే పరిశీలిస్తూ, వెనువెంటనే ఎన్నికల సంఘానికి సమగ్ర వివరాలతో కూడిన నివేదికను పంపించాలని సూచించారు. మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ ద్వారా జారీ చేయాల్సిన అనుమతుల విషయంలోనూ జాప్యానికి తావులేకుండా చూడాలని, ప్రతిరోజు ఎంసిఎంసికి వచ్చే దరఖాస్తులు, ఫిర్యాదులను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. సివిజిల్ ఫిర్యాదులను వెనువెంటనే పరిశీలిస్తూ క్షేత్రస్థాయి విచారణ జరిపి నివేదికలు అందించాలన్నారు. సివిజిల్ యాప్ గురించి ప్రజల్లో మరింత అవగాహన పెంపొందించేలా విస్తృత కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. కాగా నగదు జప్తు చేసే విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, సాధారణ ప్రజలు, వ్యాపార వర్గాలు వంటి వారు ఇబ ్బందులు ఎదుర్కోకుండా చూడాలని హితవు పలికారు. ఓటర్లను ప్రలోభపర్చేలా డబ్బు, మద్యం పంపిణీ పైప ్లయింగ్ స్క్వాడ్‌లు, ఎస్ఎస్‌టిలు తనిఖీలు నిర్వహించాలన్నారు. అదేవిధంగా ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు ఉచితంగా అందజేసే కానుకలు అనగా చీరలు, కుట్టుమిషన్‌లు వంటివి పంపిణీ చేయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. జిలా ్ల వ్యయ పరిశీలన కమిటీ నోడల్ అధికారి, జిల్లా సహకార అధికారి, సహాయ వ్యయ అధికారులతో సమన్వయం చేసుకోవాలని, సహాయ వ్యయ పరిశీలన అధికారులు రిటర్నింగ్ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. అనుమానాస్పద బ్యాంక్ లావాదేవీలు 10లక్షల కంటే మించి నగదు జమ, ఉపసంహరణ, అన్‌లైన్‌లో ద్వారా మల్టిపుల్ లావాదేవిలపై పర్యవేక్షణ చేయాలన్నారు. ఇన్‌కంటాక్స్, వాణిజ్య పన్నుల శాఖ, వ్యయ పరిశీలన శాఖలు ఎన్నికల వ్యయం నమోదులో సమన్వయంతో పనిచేయాలన్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ఎన్నికలు సజావుగా జరిగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సిఈఓ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్, ఎస్‌పి అపూర్వరావు, అదనపు కలెక్టర్‌లు హేమంత్ కేశవ్‌పాటిల్, జె.శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సద్దుల బతుకమ్మ నిర్వహణకు ఏర్పాట్లు

**- కొండెక్కిన పూలధరలు - రద్దీగా పూలమార్కెట్లు**

**నడిగూడెం అక్టోబర్ 21 ప్రభాతవార్త :** నేడు సద్దుల బతుకమ్మ నిర్వహణకు ఏరా ్వట్లు చేస్తున్నారు. గ్రామాల్లో,పట్టణాల్లో ప్రధాన కూడళ్లలో సద్దుల బతుకమ్మను అత్యంత ఘనంగా మహిళలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తునా ్నరు. ఈ నెల 14న ఎంగిలి పూవుతో బతుకమ్మ వేడుకలు ప్రారంభమయ్యాయి. నేడు సద్దు ్దల బతుకమ్మతో పండగముగియనుంది. ఈసారి తీవ్ర వర్షాభావ పరిస్థితులతో పూల ధరలు కొండెక్కాయి. ఆశించిన స్థాయిలో పూలు పూయకపోవడంతో ధరలు విపరీతంగా పెరిగాయి. దీంతో ముహిళలు ఇబ్బందులు పడక తప్పడం లేదు. బతుకమ్మ సైజు కూడా పూల కొరత కారణంగా తగు ్గతుంది. బంతి, చేమంతి, తంగెడు పూలు అందుబాటులో లేకపోవడంతో పూల మార్కెట్లకు వెళ్లి అధిక ధరలు చెల్లించి కొనుగోలు చేసుకుంటున్నారు. ఇంతకు ముందు గ్రామాల వెలుపల పొలాల్లో పూలను తీసుకొచే ్చవారు. ప్రస్తుతం పూల కొరత కారణంతో మారె ్కట్‌లో కొనుగోలు చేస్తుండటంతో మార్కెట్లన్నీ రద్దీగా తయారయ్యాయి. బతుకమ్మల ఎత్తు కూడా తగ్గిస్తున్నారు. ఇంతకు ముందు పూలు పుష్కలంగా దొరకడంతో నిలువెత్తు బతుకమ్మలను పేర్చారు. ప్రస్తుతం పరిస్థితులు అనుకూలం గా లేకపోవడంతో ఉన్న పూలతోనే సరిపెట్టుకుంటున్నారు. 9 రోజుల పాటు రోజుకో బతుకమ్మ పేరుతో బతుకమ్మ పండుగ నిర్వహిస్తూ అమ్మవారికి నైవేద్యం సమరి ్పంచారు. నేడు కూడా సద్దుల బతుకమ్మ వేడుకలల్లో స్వీట్లు, పండ్లు నైవేద్యంగా సమర్పించనున్నారు. నేటితో తెలంగాణలో బతుకమ్మ సంబరాలు ముగియనున్నాయి.

# అమరవీరుల త్యాగాలు మరువలేనవి

**- శాంతి భద్రత పరిరక్షణలో నిత్య పోరాటం**

**- పోలీస్ అమరుల త్యాగాన్ని స్మరిస్తూ నివాళులు**

**- అమరవీరుల కుటుంబ సభ్యులను జిల్లా కలెక్టర్, ఎస్పీ పరామర్శ**



**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ:** అక్టోబర్ 21 అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా నేడు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్మృతి పరేడ్ కార ్య క్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్, జిల్లా ఎస్‌పి కె.అపూర్వరావు హాజరై అమరవీరుల స్తూపం వద్ద పులమాల లతో నివాళులర్పించిన అనంతరం అమరవీరుల కుటుంబాలను పరామర్శించి వారి సమస్యల గురించి అడిగి తెలుసుకుని అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కానిస్టేబుల్ నుండి ఐపిఎస్ వరకు విధి నిర్వహణలో తమ ప్రాణాలను పణంగా పెట్టి ఇప్పటి వరకు దేశ వ్యాప్తంగా ఎందరో అమరులైయా ్యరని వారి త్యాగాలు మరువలేనివన్నారు. జిల్లా ప్రభుత ్వ యంత్రాంగం పోలీస్ అమరవీరుల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఏటా విధి నిర్వహణలో ఎంతో మంది అమరులవుతున్నారని, ఈ సంవత్సరం దేశవా ్యప్తంగా విధి నిర్వహణలో సంఘ విద్రోహ శక్తులతో పోరాడి 189మంది పోలీసులు అమరులైనారని, ఎందరో పోలీస్ సిబ్బంది తమ అమూల్యమైన ప్రాణాలను విధి నిరా ్వహణలో భాగంగా త్యాగం చేయడం జరిగిందని, వారి త్యాగం వలన నేడు శాంతియుత వాతావరణం నెలకొన్నదని, ప్రజలు కూడా శాంతియుతంగా ఉంటున్నారని, వారి త్యాగాలు మరువలేనివన్నారు. పోలీసులు శాంతి భద్రత పరిరక్షణలో నిత్యం పోరాటం చేస్తున్నారని, మన జిల్లాలో ఇప్పటి వరకు 15మంది విధి నిర్వహణ అమరులైనారని అమరవీరులైన కుటుంబ సభ్యులకు పోలీస్‌శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో 12వ బెటాలియన్ కమాండెంట్ ఎన్‌వి. సత్యశ్రీనివాసరావు, అడిషనల్ ఎస్పీ కె.హనుమంతరావు, జైల్ సూపరింటెండెంట్ దేవ్ల, ఎస్‌బి డిఎస్‌పి సోమ్‌నారాయణ్‌సింగ్, నల్లగొండ డిఎస్పీ శ్రీధర్‌రెడ్డి, డిసిఆర్‌బి డిఎస్పీ సైదానాయక్, సైబర్ క్రైం డిఎస్పీ లక్ష్మినారాయణ, ఏఆర్‌డిఎస్పీ శ్రీనివాసులు, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజు, సిఐలు, ఆర్‌ఐలు, పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

